# జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక

# National Strategy for Financial Inclusion

జాతీయ స్థాయిలో, దేశంలో పాటిస్తున్న ఆర్థిక సమీకృత విధానాలు నిరంతరం విస్తరింపచేయుటకు, కొనసాగించుటకు, ఆర్థిక రంగంలోని అందరు భాగస్వాములు ఉమ్మడిగా కృషి చేయవలసిన ఆశయాలు, లక్ష్యాలు, 'జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక 2019-2024' లో పొందుపరచబడ్డాయి.


అధికారిక ఆర్థిక సేవలు సక్రమంగా, చవకగా అందించుట, ఆర్థిక సమీకృత కార్యక్రమాలను మరింత శక్తివంతంగా విస్తరింపచేయుట, ఆర్థిక అక్షరాస్యత మరియు వినియోగదారుల రక్షణపై అవగాహన కల్పించుట ఈ వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యాలు.

**జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక**

2019-2024

ఆర్థిక శ్రేయస్సు, దేశ సుసంపన్నత, నిరంతర అభివృద్ధి సాధించడానికి, ఆర్థిక సమీకృత కార్యక్రమం వేగవంతం చేయు ప్రణాళికపై, చర్చా పత్రం.

# లక్ష్యాలు


అందరికీ ఆర్థిక
సేవల అందుబాటు
ప్రాథమిక ఆర్థిక
సేవలన్నీ సమాహారంగా
కల్పించుట
ఆర్థిక అభివృద్ధికి
భాద్యులైన భాగస్వాముల
కలయికలో పౌరులందరికీ చవకైన,
సురక్షితమైన, పారదర్శకమైన ఆర్థిక
సేవలు అందించుట ద్వారా ఆర్థిక
అభివృద్ధి సాధించుట
జీవనోపాధి
మరియు నైపుణ్యాల
పెంపునకు
అవకాశాలు కల్పించుట
ఆర్థిక
అక్షరాస్యత మరియు
శిక్షణ
వినియోగదారుల
రక్షణ
మరియు
ఫిర్యాదుల పరిష్కరణ
సమర్థవంతమైన
సమన్వయం

# విషయ సూచిక


**సంకేతాక్షరములు** (Abbreviations)

**అధ్యాయములు**

| | | |
|---|---|---|
| I. | తొలి పలుకు | 1 |
| II. | అంతర్జాతీయ విశ్లేషణ మరియు అనుభవాలు | 4 |
| III. | భారత దేశంలో ఆర్థిక సమీకృతపు స్థాయి | 8 |
| IV. | వ్యూహాత్మక లక్ష్యాలు | 17 |
| V. | సిఫారసులు | 24 |
| VI. | ఆర్థిక సమీకృత రంగంలో సాధించిన ప్రగతిని కొలుచుట | 26 |
| VII. | తుది పలుకు | 34 |
| **గ్రంథ వివరణ పట్టిక (Bibliography)** | | 35 |

# సంకేతాక్షరములు

| | |
|---|---|
| **APBS** | ఆధార్ పేమెంట్ బ్రిడ్జ్ సిస్టమ్ (ఆధార్ సంఖ్య ఆధారంగా చెల్లింపు విధానం) |
| **AEPS** | ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ (ఆధార్ సంఖ్య ఆధారంగా మైక్రో ఏ టి ఎమ్ లో ఆర్థిక లావాదేవీలు జరుపుట) (BCల వద్ద) |
| **AFI** | అలియెన్స్ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ |
| **ANBC** | ఎడ్జెస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ (సవరించిన నికర బ్యాంక్ పరపతి) |
| **ATM** | ఆటోమేటెడ్ టెల్లర్ మషీన్ |
| **APY** | అటల్ పెన్షన్ యోజన |
| **BC** | బిజినెస్ కరస్పాండెంట్ (బ్యాంకు మిత్ర) |
| **BLBC (JMLBC)** | బ్లాక్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (బ్లాకు స్థాయి బ్యాంకర్ల కమిటీ) జాయింట్ మండల స్థాయి బ్యాంకర్ల కమిటీ |
| **BSBDA** | బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ అకౌంట్ (ప్రాథమిక పొదుపు ఖాతా) |
| **CBSE** | సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ( కేంద్రీయ మాధ్యమిక విద్యా మండలి) |
| **CBK** | సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ కెన్యా |
| **CCC** | సర్టిఫైడ్ క్రెడిట్ కౌన్సెలర్స్ (ధృవీకరించబడిన పరపతి సలహాదార్లు) |
| **CDD** | కస్టమర్ డ్యూ డెలిజెన్స్ (ఖాతాదారు పాటించవలసిన జాగ్రత్తలు) |
| **CFL** | సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిటెరెసీ (ఆర్థిక అక్షరాస్యతా కేంద్రము) |
| **CGAP** | కన్సల్టేటివ్ గ్రూప్ టు అసిస్ట్ ద పూర్ (పేదల సహాయంకొరకు సలహా సంఘం) |
| **CKYC REGISTRY** | సెంట్రల్ నో యువర్ కస్టమర్ రిజిస్ట్రీ, ('మీ ఖాతాదారుని తెలిసికోండి' కేంద్రీయ రిజిస్ట్రీ) |
| **CMPFI** | కమిటీ ఆన్ మీడియమ్ టర్మ్ పాత్ ఆన్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ |
| **CONAIF** | నేషనల్ కౌన్సిల్ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ (ఆర్థిక సమీకృత జాతీయ మండలి) |
| **CSC** | కామన్ సర్వీస్ సెంటర్ (సామాజిక / సామూహిక సేవా కేంద్రం) |
| **CTS** | చెక్ ట్రంకేషన్ సిస్టమ్ |
| **DAY** | దీన్ దయాళ్ అంత్యోదయ యోజన |
| **DAY-NULM** | దీన్ దయాళ్ అంత్యోదయ యోజన నేషనల్ అర్బన్ లైవ్లీ హుడ్ మిషన్ (దీన్ దయాళ్ జాతీయ అంత్యోదయ నగర ఉపాధి యోజన) |
| **DBT** | డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (నేరుగా రుసుము బదిలీ) |
| **DCC** | డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (జిల్లా స్థాయి సమాలోచన సంఘం) |
| **DCCB** | డిస్ట్రిక్ట్ సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ (జిల్లా కేంద్ర సహకార బ్యాంక్) |
| **DDU-GKY** | దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన |
| **DFS** | డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఆర్థిక సేవల విభాగము) |
| **DLRC** | డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (జిల్లా స్థాయి సమీక్షా సంఘం) |

| | |
|---|---|
| **FAME** | ఫైనాన్షియల్ అవేర్నెస్ మెసేజ్ (ఆర్థిక అవగాహనా సందేశం) |
| **FLC** | ఫైనాన్షియల్ లిటెరసీ సెంటర్ (ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం) |
| **FIAC** | ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అడ్వయిజరీ కమిటీ (ఆర్థిక సమీకృత సలహా సంఘం) |
| **FIF** | ఫైనాన్షియల్ ఇంక్లూషన్ ఫండ్ (ఆర్థిక సమీకృత కొరకు నిధి) |
| **FIP** | ఫైనాన్షియల్ ఇంక్లూషన్ ప్లాన్ (అర్థిక సమీకృత ప్రణాళిక) |
| **FSDC** | ఫైనాన్షియల్ స్టెబిలిటీ అండ్ డెవెలప్మెంట్ కౌన్సిల్ |
| **GCC** | జనరల్ క్రెడిట్ కార్డ్ (సామాన్య క్రెడిట్ కార్డ్) |
| **GPFI** | గ్లోబల్ పార్టనర్షిప్ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ (ఆర్థిక సమీకృతానికై ప్రపంచ స్థాయి భాగస్వామ్యం) |
| **G2P** | గవర్నమెంట్ టు పర్సన్ (ప్రభుత్వం నుంచి వ్యక్తికి) |
| **IBA** | ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (భారతీయ బ్యాంకుల సంఘం) |
| **IFI** | ఇండెక్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ (ఆర్థిక సంఘటిత సూచీ) |
| **IIBF** | ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (భారతీయ బ్యాంకింగ్ మరియు విత్త సంస్థ) |
| **IMF** | ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (అంతర్జాతీయ ద్రవ్య నిధి) / (ఇన్స్యూరెన్స్ మార్కెటింగ్ ఫరమ్స్) |
| **IMPS** | ఇమీడియేట్ పేమెంట్ సర్వీస్ (తక్షణ చెల్లింపు సేవ) |
| **INFE** | ఇంటర్నేషనల్ నెట్ వర్క్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ (అంతర్జాతీయ ఆర్థిక అక్షరాస్యత వ్యవస్థ) |
| **IPPB** | ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (భారతీయ పోస్ట్ పేమెంట్ బ్యాంక్) |
| **ISP** | ఇన్స్యూరెన్స్ సర్వీస్ ప్రొవైడర్ (భీమా సేవలు అందించు సంస్థ) |
| **IR** | ఇన్స్యూరెన్స్ రెపాజిటరీ (భీమా రెపాజిటరీ) |
| **IGNOAPS** | ఇందిరా గాంధీ నేషనల్ ఓల్డ్ ఏజ్ పెన్షన్ స్కీమ్ (ఇందిరా గాంధీ జాతీయ వయోవృద్ధుల పెన్షన్ పథకం) |
| **ICT** | ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (సమాచార మరియు ప్రసార సాంకేతిక విజ్ఞానం) |
| **IRDAI** | ఇన్స్యూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవెలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (భారతీయ భీమా నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ) |
| **JAM** | జన్ ధన్ – ఆధార్– మొబైల్ |
| **KYC** | యువర్ కస్టమర్ (మీ వినియోగదారుణ్ణి తెలిసికోండి) |
| **LDO** | లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ |
| **LWE** | లెఫ్ట్ వింగ్ ఎక్ట్రీమిస్ట్ (వామపక్ష తీవ్రవాదం) |
| **MIS** | మానేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (యాజమాన్య సమాచార వ్యవస్థ) |
| **MGNREGA** | మహాత్మా గాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ఏక్ట్ (జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం) |
| **MoF** | మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ (ఆర్థిక మంత్రిత్వ శాఖ) |
| **MSME** | మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు) |

| | |
|---|---|
| **NACH** | నేషనల్ ఆటోమేటిక్ క్లియరింగ్ హౌస్ |
| **NAMCABS** | నేషనల్ మిషన్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ బ్యాంకర్స్ ఫర్ ఫైనాన్సింగ్ ఎమ్ ఎస్ ఎమ్ ఇ సెక్టర్ |
| **NABARD** | నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవెలప్మెంట్ (జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంక్) |
| **NEFT** | నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్ఫర్ (జాతీయ ఎలక్ట్రానిక్ నగదు బదిలీ) |
| **NER** | నార్త్ ఈస్టర్న్ రీజియన్ (ఈశాన్య ప్రాంతము) |
| **NCFE** | నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ (జాతీయ ఆర్థిక అక్షరాస్యత కేంద్రము) |
| **NFIS** | నేషనల్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ స్ట్రాటేజీ (జాతీయ ఆర్థిక సమీకృత వ్యూహము) |
| **NPCI** | నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (భారత జాతీయ చెల్లింపుల సంస్థ) |
| **NGO** | నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ (ప్రభుత్వేతర సంస్థ) |
| **NPS** | నేషనల్ పెన్షన్ సిస్టమ్ (జాతీయ పెన్షన్ విధానం) |
| **NRLM** | నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ (జాతీయ, గ్రామీణ–జీవనోపాధి కార్యక్రమం) |
| **NSFI** | నేషనల్ స్ట్రాటేజీ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ (జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక) |
| **NULM** | నేషనల్ అర్బన్ లైవ్లీహుడ్ మిషన్ (జాతీయ, నగర–జీవనోపాధి కార్యక్రమం) |
| **NWR** | నెగోషియబుల్ వేర్ హౌస్ రిసీట్ |
| **OECD** | ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో–ఆపరేషన్ అండ్ డెవెలప్మెంట్ (ఆర్థిక సహకారం మరియు అభివృద్ధి సంస్థ) |
| **PACS** | ప్రైమరీ అగ్రికల్చరల్ కో–ఆపరేటివ్ సొసైటీ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) |
| **P2B** | పర్సన్ టు బిజినెస్ (వ్యక్తి నుండి వ్యాపారానికి) |
| **P2P** | పర్సన్ టు పర్సన్/పీర్ టు పీర్ (వ్యక్తి నుండి వ్యక్తికి) |
| **P2G** | పర్సన్ టు గవర్నమెంట్ (వ్యక్తి నుండి ప్రభుత్వానికి) |
| **PCR** | పబ్లిక్ క్రెడిట్ రెజిస్ట్రీ (జాతీయ పరపతి రెజిస్ట్రీ) |
| **PMEGP** | ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ప్రోగ్రామ్ (ప్రధాన మంత్రి ఉద్యోగ హామీ పథకం) |
| **PMKVY** | ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (ప్రధాన మంత్రి నైపుణ్య వికాస పథకం) |
| **PMJDY** | ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (ప్రధాన మంత్రి జన్ ధన్ పథకం) |
| **PPF** | పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (జాతీయ భవిష్య నిధి) |
| **PB** | పేమెంట్ బ్యాంక్ (చెల్లింపు బ్యాంక్) |
| **PMJJBY** | ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన (ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా పథకం) |
| **PMMY** | ప్రధాన మంత్రి ముద్రా యోజన (ప్రధాన మంత్రి ముద్రా పథకం) |
| **PMSBY** | ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన (ప్రధాన మంత్రి సురక్ష భీమా పథకం) |
| **PFRDA** | పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవెలప్మెంట్ అథారిటీ (పెన్షన్ నిధుల నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ) |
| **PSGIC** | పబ్లిక్ సెక్టర్ జనరల్ ఇన్స్యూరెన్స్ కంపెనీస్ (ప్రభుత్వ రంగ సామాన్య భీమా సంస్థలు) |
| **RoC** | రెజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ (కంపెనీల రిజిస్ట్రారు) |

| | |
|---|---|
| **RTGS** | రియల్ టైమ్ గ్రాస్ సెటిల్మెంట్ |
| **RXIL** | రిసీవబుల్స్ ఏక్స్చేంజ్ ఆఫ్ ఇండియా |
| **RBI** | రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ రిజర్వ్ బ్యాంక్) |
| **SC** | షెడ్యూల్డ్ కాస్ట్ (షెడ్యూల్డ్ కులము) |
| **ST** | షెడ్యూల్డ్ ట్రైబ్ (షెడ్యూల్డ్ జాతి) |
| **SEBI** | సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా |
| **SFB** | స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్స్ (చిన్న ఋణ బ్యాంకులు) |
| **SIDBI** | స్మాల్ ఇండస్ట్రీస్ డెవెలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారతీయ లఘు పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్) |
| **SLBC** | స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కమిటీ (రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ) |
| **SME** | స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రయిజెస్ (చిన్న మరియు మధ్య తరహా సంస్థలు) |
| **SPV** | స్పెషల్ పర్పస్ వెహికిల్ |
| **SRLM** | స్టేట్ రూరల్ లైవ్లీహుడ్స్ మిషన్ (రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి కార్యక్రమం) |
| **TGFIFL** | టెక్నికల్ గ్రూప్ ఆన్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అండ్ ఫైనాన్షియల్ లిటెరసీ, (ఆర్థిక సమీకృత మరియు ఆర్థిక అక్షరాస్యత మీద సాంకేతిక బృందము) |
| **TReDS** | ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ |
| **UFA** | యూనివర్సల్ ఫైనాన్షియల్ ఏక్సెస్ |
| **UIDAI** | యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ) |
| **UNSDG** | యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవెలప్మెంట్ గోల్స్ |
| **UPI** | యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్ఫేస్ (ఏకీకృత చెల్లింపుల వ్యవస్థ) |
| **USSD** | అన్ స్ట్రక్చర్డ్ సప్లిమెంటరీ సర్వీస్ డాటా |
| **WDRA** | వేర్ హౌసింగ్ డెవలప్మెంట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ (వేర్ హౌసింగ్ అభివృద్ధి మరియు నియంత్రణ ప్రాధికార సంస్థ) |


# జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక

## I తొలిపలుకు

1.1 ఆర్థిక ప్రగతికి మరియు పేదరిక నిర్మూలనకు ఆర్థిక సమీకృతం ఎంతో కీలకమని ప్రపంచవ్యాప్తంగా,మరింత గుర్తించబడుతోంది. అధికారిక ఆర్థిక వసతుల లభ్యత (Access to formal finance), ఉద్యోగ అవకాశాలను పెంచి, ఆర్థిక అనిశ్చితులను తగ్గించి, మానవ వనరుల అధిక వినియోగానికి తోడ్పడతాయి. అధికారిక ఆర్థిక సేవల (Formal Financial Services) లభ్యత కొరవైతే, వ్యక్తులు మరియు సంస్థలు వారి ఆర్థిక అవసరాలకు మరియు పురోగతికి, పరిమితమైన వనరులపై ఆధారపడవలసి ఉంటుంది లేదా అధిక మూల్యం చెల్లించి ఇతర అనాధీకృత రుణదాతలనుండి సొమ్ము పొందవలసి ఉంటుంది. స్థూలంగా ఆలోచిస్తే, ఆర్థిక సమీకృతం, స్థిరమైన మరియు సమీకృత సామాజిక-ఆర్థిక పురోగతికి సహాయపడగలదు.

1.2 ఆర్థిక సమీకృతం, జాతీయ స్థాయిలో ఉత్పాదన పెంచి, పేదరికాన్ని, ఆదాయ అసమానతలను తగ్గించగలదని ఋజువయింది. స్త్రీలకు సంబంధించి, లింగ సమానత్వం మరియు సాధికారత సాధించడంలో ఆర్థిక సంఘటితం ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఈ ఆర్థిక స్వేచ్ఛ, స్త్రీలు మరియు వారి కుటుంబాలు పేదరికంనుంచి బయటపడి తిరిగి పేదరికంలో చిక్కుకు పోకుండా మరియు తిరిగి వడ్డీవ్యాపారుల దోపిడీకి గురి కాకుండా, లాభకరమైన ఆర్థిక కార్యకలాపాలు చేపట్టడానికి సహాయపడుతుంది. సుసంఘటితమైన ఆర్థిక వ్యవస్థ, స్థిరత్వం, సమగ్రత మరియు సమానాభివృద్ధికి ఊతమిస్తుంది. అందువల్ల, భౌతిక, సామాజిక-సాంస్కృతిక మరియు మానసిక కారణాలవల్ల కొన్ని వర్గాలు ఆర్థిక వ్యవస్థనుండి మినహాయించబడకుండా, విధానకర్తలు తప్పక శ్రద్ధ వహించాలి. ఆర్థిక వ్యవస్థలో సమీకృతం కాకపోవడానికి ఆటంకమయ్యే కొన్ని ముఖ్య అసంకల్పిత కారణాలు :

**చిత్రము 1 ఆర్థిక వ్యవస్థకు బాహ్యంగా ఉండుటకు కారణములు**



## ఆర్థిక సమీకృతము మరియు ఐక్యరాజ్య సమితి అభివృద్ధి లక్ష్యాలు

1.3 ఐక్యరాజ్య సమితియొక్క పదిహేడు అభివృద్ధి లక్ష్యాలలో (2030 నాటికి), ఏడు స్థిరమైన ప్రపంచవ్యాప్త అభివృద్ధికి, పేదల మరియు ఉపేక్షించబడిన వర్గాల బ్రతుకులు మెరుగుపరచుటకు, ఆర్థిక సమీకృతం ముఖ్య ఆవశ్యకత అని గుర్తించుట గమనార్హం. (హోమ్–సస్టైనబుల్ డెవెలప్మెంటల్ గోల్స్, 2018)

## భారతదేశానికి సంబంధించి,'ఆర్థిక సమీకృతం' యొక్క నిర్వచనం

1.4 ఆర్థిక సమీకృతం ఈ విధంగా నిర్వచించ బడినది: "బలహీన మరియు అల్పాదాయ వర్గాలకు ఆర్థిక సేవలు మరియు సమయానికి తగినంత ఋణసౌకర్యాలు, చవకగా లభించే విధానం రూపొందించుట". (కమిటీ ఆన్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ – అధ్యక్షులు : డా. సి రంగరాజన్, ఆర్ బి ఐ, 2008). ద కమిటీ ఆన్ మీడియం టర్మ్ పాత్ టు ఫైనాన్షియల్ ఇంక్లూషన్ (అధ్యక్షులు: శ్రీ దీపక్ మొహంతి, ఆర్ బి ఐ, 2015) ఆర్థిక సంఘటితంయొక్క లక్ష్యాన్ని ఈ విధంగా వివరించింది– "పొదుపు, నిధుల బదిలీ, ఋణ సౌకర్యాలు, ప్రభుత్వ భీమా మరియు పెన్షన్ ప్రయోజనాలు మొదలైన ప్రాథమిక ఆర్థిక ఉత్పత్తులను చిన్న / మధ్య తరగతి వ్యవసాయదారులకు, అల్పాదాయ కుటుంబాలకు సరసమైన ధరకు సురక్షితంగా అందించుట మరియు ఖర్చు తగ్గించడానికి, సేవల లభ్యత మెరుగుపరచడానికి, సాంకేతికతను మరింతగా వినియోగించుకోవడం ద్వారా క్రమంగా సామాజిక నగదు బదిలీలు, చిన్న మధ్యమ శ్రేణి వ్యాపారస్తులకు ఋణలభ్యత పెంచుట.

## ఆర్థిక సమీకృత ప్రణాళిక – హేతుబద్ధత (Rationale)


1.5 దేశంలో ఆర్థిక సమీకృతాన్ని ధృఢతరం కావించుటకు, ఇదివరకే ఎన్నో ప్రయాసలు చేయబడ్డాయి. (Chapter III - Status of Financial Inclusion in India). అయితే, ఆర్థిక సేవలు ఇంతవరకు అందుబాటులోలేని / తగినంతగాలేని ప్రాంతాలలో, వివిధవర్గాలకు ఈ సేవలు లభ్యమయ్యేలా చేయడానికి ఇంకా ఎంతో కృషి చేయవలసి ఉంది. దేశ ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని, జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక 2019–2024, వివిధ ఆర్థిక ఉత్పత్తులు/సేవల లభ్యతలో స్వాభావిక అడ్డంకులను తొలగించడానికి ప్రయత్నిస్తుంది. సమగ్రమైన ఆర్థిక వ్యవస్థ (మేలైన ఆర్థిక సమీకృత విధానాలు, ఆర్థిక అక్షరాస్యత మరియు వినియోగదారుల భద్రతల మద్దతుతో), ఆర్థిక వికాసానికే గాక, ఆదాయంలోని అసమానతలు సరిదిద్ది, పేదరికం తగ్గించి, సామాజిక ఐక్యత పెంచి, ఆర్థిక అభివృద్ధి ఫలాలు అందరికీ పంచగలిగే శక్తి కలిగి ఉంటుంది. ఒకవేళ, దిగువ / అల్పాదాయ వర్గాల ప్రజలు,ఆర్థిక వ్యవస్థలో విలీనం కాలేకపోతే, వారు గత్యంతరంలేక అనియత మార్గాలను ఎంచుకొని (informal options) ఆర్థిక సమస్యలు, అప్పులు, పేదరికం వంటి దురవస్థలకు లోనుకావచ్చు.

---

1 తీవ్రమైన పేదరిక నిర్మూలన, ఆకలి తొలగించి, ఆహార భద్రత పెంచుట, ఆరోగ్యం, కుశలత పెంచుట, లింగసమానత్వం ప్రోత్సహించుట, నిరంతర ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుట, సంపూర్ణ ఉపాధి కల్పన, పటిష్ఠమైన మౌలిక సదుపాయాల నిర్మాణము, పారిశ్రామికీకరణ, నవీకరణలను ప్రోత్సహించుట, దేశ/విదేశాల మధ్య ఆదాయ అసమానతలు తగ్గించుట.

https://www.un.org/sustainabledevelopment/sustainable-development- goals చూడుము.

### చిత్రము 1.2 – సమీకృతము, అక్షరాస్యత, ఫిర్యాదుల పరిష్కారము




1.6 ఆర్థిక సమీకృత సలహా సంఘం (Financial Advisory Committee) ఆధ్వర్యంలో, రిజర్వ్ బ్యాంకుచే, జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక 2019–2024, తయారు చేయబడింది. భారత ప్రభుత్వం, సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI), భారతీయ భీమా నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థ (IRDAI), భారతీయ పెన్షన్ నిధుల నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థల (PFRDA) వంటి ఆర్థిక రంగ నియంత్రకుల నుండి లభించిన సలహా, సూచనల ఆధారంగా, ఈ ప్రణాళిక రూపొందించబడినది. ఇంతేగాక, జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణ అభివృద్ధి బ్యాంక్ (NABARD) భారత, జాతీయ చెల్లింపుల సంస్థ (NPCI), వాణిజ్య బ్యాంకులు, "బ్యాంకు మిత్ర" కంపెనీలు (CORPORATE BUSINESS CORRESPONDENTS), మొదలయిన భాగస్వాములందరితో జరిపిన విస్తారమైన చర్చల పర్యవసానాలు దీనిలో చేర్చబడ్డాయి. భారత దేశంలో ఆర్థిక సమీకృతం యొక్క స్థితిపై విశ్లేషణ, ఎదురయ్యే ఆటంకాలు, నిర్దిష్టమైన లక్ష్యాలు, వాటిని సాధించే మార్గాలు, సాధించిన పురోగతి సమీక్షించే విధానాలు ఇందులో చర్చించబడ్డాయి.

# II అంతర్జాతీయ విశ్లేషణ మరియు అనుభవాలు

2.1 ఆర్థిక సమీకృతం, ప్రపంచవ్యాప్తంగా స్థిరమైన ఆర్థిక అభివృద్ధికి కీలక సాధనమని యునైటెడ్ నేషన్స్ సస్టైనబుల్ డెవెలప్మెంట్ గోల్స్ (SDGs) ఉద్ఘాటించడంతో, వివిధ దేశాలు, నియత ఆర్థిక సేవల లభ్యత పెంచడానికి అవసరమయిన ప్రణాళికలు / విధానాలు రూపొందిస్తున్నాయి. 2020 నాటికి అందరికీ ఆర్థిక సేవలు కల్పించడం (Universal Financial Access) ప్రపంచ బ్యాంక్ అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్య అంశం. దీనిద్వారా, అధికారిక ఆర్థిక వ్యవస్థలో (Formal Financial System) భాగంకాని వయోజనులకు సొమ్ము దాచుకొనుటకు, సొమ్ము పొందుటకు / పంపించుటకు వీలుగా ఒక చెల్లింపు ఖాతా (Transaction Account) కల్పించడం ఒక లక్ష్యం (యూనివర్సల్ ఫైనాన్షియల్ ఏక్సెస్ 2020,2018). ఈ ప్రతిష్టాత్మక లక్ష్యాన్ని సాధించుటకు, ప్రపంచ బ్యాంక్ బృందం, తమ ప్రత్యేక చర్యలద్వారా ఒక వంద కోట్ల ప్రజలకు 'ట్రాన్సాక్షన్ ఖాతా' సదుపాయం కల్పించాలని నిశ్చయించింది. ఈ ప్రయత్నంలో భాగంగా, ఈ క్రింది అంశాలు బలోపేతం చేయడానికి, వివిధ దేశాలతో కలిసి పనిచేస్తుంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిబద్ధత కల్పించుట, చట్ట / నియంత్రణ నిబంధనలు రూపొందించుట, ఆర్థిక / సాంకేతిక మౌలిక సదుపాయాలు వృద్ధిచేయుట మరియు ప్రమాణ – నిర్ణయ సంస్థల (standard - setting bodies) సిఫారసులు / మార్గ దర్శకాల ద్వారా, ప్రపంచ వ్యాప్తంగా ట్రాన్సాక్షన్ ఖాతాల లభ్యత పెంచుట.

2.2 ప్రభుత్వ ప్రాధాన్యతలు, సంస్కరణల అమలుకు సంస్థల సన్నద్ధత, ఆర్థిక విపణుల పరిణామం, చెల్లింపుల మౌలిక వ్యవస్థ, ప్రజల ఆర్థిక స్థితి, ఆర్థిక వ్యవహారాలను ప్రభావితంచేసే సాంప్రదాయిక నమ్మకాలలో భేదాల కారణంగా, ప్రతిదేశం ఆర్థిక సమీకృతం కొరకు ప్రత్యేక ప్రణాళిక అవలంబిస్తుంది. ఈ కారణంగా, కేవలం వివిధ దేశాల సామాజిక / ఆర్థిక నేపథ్యం, రాజకీయ వ్యవస్థ, సంస్కృతి / సాంప్రదాయిక విశ్వాసాలు విశ్లేషించి, మన దేశ ఆర్థిక సమీకృత ప్రణాళిక రూపొందించడానికి అవసరమయిన పరిజ్ఞానాన్ని పొందలేము. అయినప్పటికీ ఇతర దేశాలలో ఆర్థిక సమీకృత విధానాల అమలులో ఎదురైన అనుభవాలు మరియు వారిచ్చిన సమాచారం, మన నిర్ణయాలు తీసుకొనేముందు పరిశీలించడం, ప్రయోజనకరమౌతుంది.

వివిధ దేశాలలోని 'నేషనల్ ఐడెంటిటీ' విధానం వలెనే, మన దేశంలో 2009 లో 'ఆధార్ కార్డ్' ప్రవేశపెట్టడం జరిగింది. ఆర్థిక అక్షరాస్యతకు ఇతరదేశాలు ఇస్తున్న ప్రాధాన్యం గుర్తించి, ప్రస్తుత ఆర్థిక సమీకృత ప్రణాళికలో (NSFI), ఆర్థిక అక్షరాస్యత ఒక మూలస్థంభంగా పరిగణించబడింది.

2.3 ప్రపంచవ్యాప్తంగా, జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళిక అమలు, గత దశాబ్దంలో ఎంతగానో పెరిగింది. 2018 సం. మధ్య కాలానికి, బ్రెజిల్, చైనా, ఇండోనేషియా, పెరు, నైజీరియాలతో సహా, 35 కంటే అధిక దేశాలు జాతీయ ఆర్థిక సమీకృత వ్యూహాన్ని (NFIS) ప్రారంభించాయి. మరొక 25 దేశాలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. ఇంకా, అనేక దేశాలు వారి ప్రాథమిక NFIS పత్రాన్ని నవీకరించాయి (ప్రపంచ బ్యాంక్ బృందం, 2018). వివిధ దేశాల ప్రణాళికలలో సమీక్షించబడిన ముఖ్యమైన ఉమ్మడి అంశాలు, ఈ క్రింద పేర్కొనబడ్డాయి:

## నాయకత్వం

2.4 ఆర్థిక సమీకృత లక్ష్యాలు సాధించడానికి దూరదృష్టి, ప్రజలను ఆకట్టుకొనే బలమైన నాయకత్వం ఎంతో అవసరం. ఆర్థిక సమీకృత విధానాలు పూర్తిగా సఫలీకృతం కావడానికి కొంత సమయం పడుతుంది. అందువల్ల, ఎంతో ముందుచూపు, సమన్వయ సామర్థ్యం కలిగిన నాయకత్వం ఉండడం ఎంతో అవసరం.

## లక్ష్య సాధనకు కృషి

2.5 ఆర్థిక సమీకృత విధానాలు సాధారణంగా, ఎమ్.ఎస్.ఎమ్.ఈ (MSME) వ్యవసాయం, లేక ప్రత్యేక ప్రాంతాలు అనగా ఆదర్శ జిల్లాలపై (Aspirational Districts) కేంద్రీకరించబడి ఉంటాయి. ఈ లక్ష్యాల కొరకు కార్యచరణ పథకాలు రూపొందించి, వివిధ రంగాలకు అవసరమైన పురోగతిని సమీక్షిస్తూ ఉండాలి.

## నియంత్రణా వ్యవస్థ

2.6 వినియోగదారుల ప్రయోజనాలు కాపాడుటకు, మోసాలు నివారించి న్యాయమైన లావాదేవీలు ప్రోత్సహించుటకు, పటిష్ఠమైన నియంత్రణా మరియు చట్ట వ్యవస్థ అవసరం. ఇంకా, నిబంధనలు, నవీకరణలకు వీలు కల్పించేవిధంగా ఉండాలి. ఇందుకై, నియంత్రిత పర్యావరణంలో (Regulatory Sandboxes) క్రొత్త ఉత్పాదనలు పరీక్షించి, తెలుసుకొనే అవకాశాలు కల్పించాలి. దీనితోపాటు, దీర్ఘకాలిక సామర్థ్యం పెంపొందించుకొని, నష్టాలు తగ్గించుకొనుటకు, ప్రయోగాత్మక పథకాలు (Pilot Projects) ప్రోత్సహించాలి.

## మార్కెట్ అభివృద్ధి చేయుట

2.7 నిర్దిష్ట వర్గాల అవసరాలకు అనుగుణంగా, వివిధ నియంత్రణల ద్వారా మార్కెట్ విస్తరణ మరియు వృద్ధి చేయడం ముఖ్యం. సార్వజనిక బ్యాంకింగ్ వ్యవస్థ (Universal Banking), ప్రస్తుత వినియోగదారులకు సేవలు అందిస్తూ ఉన్నా, సాంకేతికను వినియోగించి, చవకగా, అధిక సంఖ్యలో సేవలు అందించే విభిన్నమైన సంస్థలకు, అవకాశం కల్పించాలి. మార్కెట్ విస్తరణలో భాగంగా, ఈ క్రింది చర్యలు చేపట్టవచ్చు– గ్రామీణ ప్రాంతాలలో సేవా కేంద్రాల సంఖ్యను పెంచడం, గ్రామీణ ప్రాంతాలలో ఋణ సౌకర్యాలు అధికంచేయడానికి, ప్రత్యేక ఉపశాఖల ఏర్పాటుకు వీలుగా, ప్రూడెన్షియల్ నిబంధనలు సరళీకరించడం, పెన్షన్, భీమా, కుటుంబాలకు రాయితీలు మొదలైన అధిక మొత్తపు చెల్లింపులు, నగదు రహితంగా (డిజిటలైజడ్) చేయడం, క్రొత్త సంస్థలను, ఉత్పత్తులను, సేవలను ప్రోత్సహించడం.

## మౌలిక వ్యవస్థ బలోపేతం చేయుట

2.8 రుణాలు, వసూళ్లు / చెల్లింపులు మొ. కార్యకలాపాలకు అనువైన మౌలిక వాతావరణం నెలకొల్పడం అవసరం. ఈ దిశగా, దేశవ్యాప్త గుర్తింపు విధానం కల్పించుట, క్రెడిట్ రెజిస్ట్రీ డాటాబేస్ ఏర్పాటుచేయుట, బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేని వారికి “ఓపెన్ అండ్ ఇంక్లూసివ్” చెల్లింపు సౌకర్యం నెలకొల్పుట మొదలైన చర్యలు

తీసికోవలెను. నగదు / కాగిత రహిత ఆర్థిక లావాదేవీలు జరుపుటకు అనువుగా, జాతీయ స్థాయి గుర్తింపు విధానాన్ని కల్పించాలి. వినియోగదారుడి సమ్మతితో నెలకొల్పబడ్డ ఇటువంటి వ్యవస్థ వలన వినియోగదారుడిని వ్యవస్థలో సమ్మిళితం చేయడం, లావాదేవీలు జరపడం సులభమౌతాయి. పైగా దీనివల్ల బ్యాంక్ ఖాతాలద్వారా, ప్రభుత్వం–వ్యక్తి (G 2 P) / వ్యక్తి–ప్రభుత్వాల (P 2 G) మధ్య కార్యకలాపాలు ఎన్నో రెట్లు పెరుగుతాయి. నియంత్రణతోకూడిన బలమైన చెల్లింపు వ్యవస్థ, పోటీ పెంచి, పెరగుదలని క్రమబద్ధంచేసి తద్వారా వినియోగదారులకు, వారికి నచ్చిన క్రొత్త ఉత్పాదనలను మరియు వెసులుబాటును అందిస్తుంది. అలాగే, పరపతి సంస్థలు, ఋణ ప్రతిపాదనలపై వివేకమైన నిర్ణయాలు తీసికొనడానికి, ఖచ్చితమైన పరపతి గణాంక వివరాలు (credit database) తోడ్పడతాయి.

## చివరి మైలు డెలివరి (last mile delivery)

2.9 అనేక దేశాల్లో, ఆర్థిక సేవలు వినియోగదారుడి చేతికి అందేలా చేయడం ఒక ముఖ్య సమస్య. ఎందుకంటే, గ్రామీణ వినియోగదారులు వారి రోజువారీ పనులు వదులుకొని దూరంగా ఉన్న ఆర్థిక సేవా సంస్థకు వెళ్లలేరు. ఈ దూరం, కాలయాపన వారిని నిరుత్సాహపరచకుండా చర్యలు తీసికోవాలి. ఇందుకై, వివిధ దేశాలలో సంప్రదాయిక ఆర్థిక సంస్థలు, ఏజెంట్లనుగాని, బిజినెస్ కరస్పాండెంట్లనుగాని నియమించడానికి అనుమతించే విధానాలు ప్రవేశపెట్టారు. బ్యాంకు మిత్ర (బిజినెస్ కరస్పాండెంట్లు) వినియోగదారునికి ఆర్థిక సేవలు త్వరితంగా అందించగలుగుతున్నారు. అయితే, వినియోగదారుల రక్షణ, అనువైన ఉత్పాదనలు అందించుట, ఆర్థిక అవగాహన మెరుగుచేయుట, ఏజంట్లపై సమర్థవంతమైన అజమాయిషీ, ఏజంట్ల / బిజినెస్ కరస్పాండెంట్ల వ్యవస్థ నిర్వహణ వంటి అంశాలపై, విధానాత్మక చర్యలు అవసరం.

## నూతన కల్పనలు మరియు సాంకేతికత

2.10 ఆర్థిక రంగంలో వస్తున్న నూతన కల్పనలు మరియు సాంకేతికత కారణంగా అనేక ఆర్థిక–సాంకేతిక (fin-tech) సంస్థలు ఆర్థిక సేవలు అందించడానికి ముందుకు వస్తున్నాయి. వీటిమధ్య పోటీపెరిగి, వినియోగదారునికి అనువైన ఉత్పత్తులు, సులభంగా లభ్యమౌతున్నాయి. కానీ, ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్ లేని వినియోగదార్లు, ఈ సదుపాయాలు పొందలేకపోతున్నారు. అట్టి వినియోగదారులకు చేయూత నివ్వడానికి, సాంకేతికతకు / ఏజంట్లకు మధ్య సమతుల్యత పాటించడం ముఖ్యం. సాంకేతికత వేగంగా మార్పుచెందుతూ ఉంటుంది గనుక, ఈ సాంకేతిక సంస్థలపై పర్యవేక్షణ అత్యంత అవసరం మరియు నియంత్రణ విధానాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుస్తూ ఉండాలి.

## ఆర్థిక అక్షరాస్యత మరియు అవగాహన

2.11 ఆర్థిక పరిజ్ఞానంగల వినియోగదారులే సరైన ఆర్థిక నిర్ణయాలు తీసికొనగలరనే అభిప్రాయం బలపడడంతో, విశ్వవ్యాప్తంగా ఈ విషయమై శ్రద్ధచూపడం జరుగుతోంది. ఆర్థిక అక్షరాస్యత, వినియోగదారుడికి ఉత్పత్తులను గురించిన అవగాహన, సరైన ఉత్పత్తి ఎంచుకొనే సామర్థ్యం / ఫిర్యాదుల పరిష్కార విధానం గురించిన జ్ఞానాన్ని ఇస్తుంది. స్త్రీలు, యువత, పిల్లలు, వృద్ధులు, చిన్న వ్యాపారస్తులు మొదలైన వర్గాల వారికి, ఆర్థిక అవగాహన

పెంచడంపై ప్రస్తుతం శ్రద్ధ పెరుగుతోంది. విషయ పరిజ్ఞానం మరియు ప్రక్రియా పరిజ్ఞానం పెంచుటకు వివిధ శాస్త్రీయ సాధనాలు రూపొందించడంపై దృష్టి సారించడం జరుగుతోంది. డిజిటల్ లావాదేవీలు పెరుగుతుండడంవల్ల, ఈ రంగంలో అక్షరాస్యత వృద్ధిచేయడం ఎంతో అవసరం.

## వినియోగదారుల రక్షణ

2.12 ఆర్థిక వ్యవస్థలో క్రొత్తగా అడుగిడుతున్నవారు, మోసపోయే అవకాశం ఎక్కువ ఉంటుంది గనుక వారి భద్రత, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, ఆర్థిక సమీకృత అభివృద్ధికి చాలా ముఖ్యం. పైగా, డిజిటల్ ఆర్థిక సేవలు విపరీతంగా వృద్ధిచెందుతున్న తరుణంలో, దీని ఆవశ్యకత ఇంకా పెరిగింది. మార్కెట్ పర్యవేక్షణ, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారానికి పటిష్ఠమైన విధానం సృష్టించడం, ఆర్థిక రంగ నియంత్రకుల మధ్య అధిక సమన్వయం (ముఖ్యంగా ఉత్పత్తుల మార్కెట్లకు సంబంధించి) కల్పించడం, ఈ దిశగా తీసికొన్న కొన్ని చర్యలు.

## పర్యవేక్షణ మరియు మూల్యాంకనం (Monitoring and Evaluation)

2.13 ఆర్థిక సమీకృత రంగంలో సాధించిన అభివృద్ధిని నిర్ణీత కాలాలలో పర్యవేక్షించడం, విశ్లేషించుకోవడం అవసరం. దీనివల్ల అవరోధాలు తెలిసికొని, దిద్దుబాటు చర్యలు తీసికోవడానికి వీలవుతుంది. వివిధ దేశాలు / సంస్థలు ఆర్థిక సమీకృత రంగంలో సాధించిన ప్రగతి సమీక్షించుటకు సేవల లభ్యత, వినియోగం, నాణ్యత ప్రమాణాలక్రింద, విశ్వసనీయమైన గణాంకాలు అవసరమని భావిస్తున్నాయి.

2.14 స్థిర మరియు సమీకృత వృద్ధి లక్ష్యంగా ఉన్న భారత ఆర్థిక విధానంలో, ఆర్థిక సమీకృతం ఎంతో ముఖ్యమైన విధాన లక్ష్యం. తదుపరి అధ్యాయంలో, ఆర్థిక సమీకృతం కొరకు భారతదేశం తీసికొన్న చర్యలు, ప్రత్యేకించి పైన పేర్కొన్న అనుభవాల నేపథ్యంలో ఈ రంగంలో సాధించిన విజయాలు, సంగ్రహంగా వివరించబడ్డాయి. అదనంగా, ఆర్థిక సమీకృత రంగం ఎదుర్కొంటున్న తీవ్రమైన ప్రతిబంధకాలు చర్చించబడ్డాయి.

# III భారత దేశంలో ఆర్థిక సమీకృతపు స్థాయి
## (Status of Financial Inclusion in India)

3.1 భారత దేశంలో విధానకర్తలు, ఆర్థిక సుస్థిరతపై పేదరికం తీవ్ర ప్రభావం చూపుతుందని గుర్తించారు. అందువల్ల, పేదరికాన్ని అన్నివిధాలా నిర్మూలించడానికి, ఆర్థిక ప్రగతి యొక్క ఫలాలు పేదలకు, ఇతర బడుగు వర్గాలకు అందించడానికి నిరంతరం కృషి సలుపుతూ వచ్చారు.

3.2 భారతదేశంలో, ఆర్థిక సమీకృత ప్రణాళిక, 1956 సం॥లో జీవిత భీమా సంస్థల (Life Insurance Companies) జాతీయీకరణతోనే మొదలయింది. ఆ తరువాత 1969, 1980 సం॥లలో బ్యాంకులు జాతీయం చేయబడ్డాయి. సామాన్య భీమా కంపెనీలు (General Insurance Companies), 1972 లో జాతీయం చేయబడ్డాయి. దేశంలో ఆర్థిక సమీకృత స్థాయి సమీక్షిస్తే, ఈ రంగంలో కొన్ని ఏళ్లుగా అనేక కార్యక్రమాలు అమలుచేసినట్లు అర్థమవుతుంది.

3.3 భారతదేశం, జి పి ఎఫ్ ఐ (GPFI - ఆర్థిక సమీకృతానికై ప్రపంచ భాగస్వామ్యం), ఓ ఈ సి డి (OECD) (ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో–ఆపరేషన్ అండ్ డెవెలప్మెంట్, ఆర్థిక సహకారం మరియు అభివృద్ధి సంస్థ) వంటి విభిన్న అంతర్జాతీయ వేదికలలో, చురుకైన పాత్ర పోషిస్తోంది. జి పి ఎఫ్ ఐ ఉపసంఘమైన, రెగ్యులేషన్ మరియు స్టాండర్డ్ సెట్టింగ్ బాడీస్ లో ఇండోనిషియా, బ్రిటన్‌తో బాటు, భారతదేశం ఒక సహ అధ్యక్షహోదా కలిగిఉంది. జి పి ఎఫ్ ఐ లో ఎప్పటికప్పుడు ప్రచురించబడే డిజిటలైజేషన్, నియంత్రణ, ఆర్థిక సంఘటితంపై పరిశోధనా పత్రాలు, విధాన మార్గదర్శకాలు రూపొందించడంలో, భారతదేశ చురుకైన పాత్ర ఉంది. ఇంతేగాక, ప్రస్తుతం, రిజర్వ్ బ్యాంక్ నాలుగు కార్య నిర్వాహక వర్గాలలో సభ్యత్వం కలిగి ఉంది– స్టాండర్డ్స్ ఇంప్లిమెంటేషన్ అండ్ ఇవాల్యువేషన్, డిజిటల్ ఫైనాన్షియల్ లిటెరసీ, ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఫర్ ఎమ్ ఎస్ ఎమ్ ఇస్ మరియు కోర్ కాంపిటెన్సీస్ ఫర్ ఫైనాన్షియల్ లిటెరసీ. ఈ కార్య నిర్వాహక వర్గాలు, ఓ ఈ సి డి (OCED) స్థాపించిన ఇంటర్నేషనల్ నెట్ వర్క్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో పనిచేస్తాయి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా, భారతదేశం కూడా, జూన్ 2017 లో, ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అడ్వయిజరీ కమిటీ ఆధ్వర్యంలో, ఆర్థిక సమీకృతం కొరకు జాతీయ ప్రణాళిక రూపొందించడం ప్రారంభించింది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (DFS), డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్ అఫైర్స్ (DEA), మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ (MOF), భారత ప్రభుత్వం (GOI), రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI), సెబీ (SEBI), ఐ ఆర్ డి ఏ (IRDA), పి ఎఫ్ ఆర్ డి ఏ (PFRDA), నాబార్డ్ (NABARD) మరియు ఎన్ పి సి ఐ (NPCI) వంటి భాగస్వాములందరినుండి అభిప్రాయాలు సేకరించి, ఈ పత్రం రూపొందించడం జరిగింది.

### నాయకత్వం

3.4 ఆర్థిక సమీకృత కార్యక్రమాన్ని సఫలీకృతం చేయ్యాలంటే ముందుచూపు మరియు ఆకర్షణగల బలమైన నాయకత్వం ముఖ్య అవసరం. భారత విధానకర్తలు, ఆర్థిక సమీకృత సమగ్ర పురోభివృద్ధికి, ధృడ సంకల్పంతో ఒక జాతీయ కార్యక్రమం రూపొందించారు. అదే, ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన (PMJDY). ఆగస్ట్ 2014 లో ప్రారంభించబడిన ఈ కార్యక్రమం, దేశ ఆర్థిక సమీకృత ఉద్యమంలో ఒక చారిత్రాత్మక సంఘటన. ఈ కార్యక్రమం ప్రస్తుతం అందుబాటులోగల బ్యాంకింగ్ వ్యవస్థ / సాంకేతిక సాధనాలు ఉపయోగించి, ప్రతి ఇంటికి ప్రాథమిక ఆర్థిక సదుపాయాలు అందేలాచేస్తూ, సేవల లభ్యతలోగల వ్యత్యాస్యాన్ని పూరించింది.

3.5 పి ఎమ్ జె డి వై (PMJDY) క్రింద, 5 ఏళ్ల సం॥ల స్వల్పకాలంలోనే అనగా జనవరి 30, 2019 వరకు రూ. 89,257 కోట్ల డిపాజిట్లతో 34.01 కోట్ల ఖాతాలు తెరవబడ్డాయి. ఒకవారంలో PMJDY క్రింద అత్యధిక ఖాతాలు (సంఖ్య 1,80,96,130) తెరవబడిన ఘనత, గినిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. గుత్తగా కొన్ని ప్రాథమిక ఆర్థిక సేవలు (Basic Bouquet of Financial Services) అనగా రూ. 10,000 ఓవర్ డ్రాఫ్ట్, ప్రమాదవశాత్తు మరణం మరియు అంగవైకల్య భీమా, టర్మ్ లైఫ్ కవర్, వృద్ధాప్య పెన్షన్ వంటి సేవలు పి ఎమ్ జె డి వై ఖాతాదార్లకు కల్పించబడ్డాయి. ప్రతి ఇంటిలో, ప్రతి వయోజనుడు ఖాతా తెరవడంపైన దృష్టి పెట్టడం జరిగింది.

3.6 ప్రధాన మంత్రి సురక్ష భీమాయోజన (PMSBY) క్రింద 18–70 వయసు మధ్య గల అందరు ఖాతాదారులు సంవత్సరానికి కేవలం రూ. 12/– చెల్లించి, రూ. 2 లక్షల ప్రమాద మరణ / అంగవైకల్య భీమా పొందవచ్చును. మరొక భీమా పథకం, ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన (PMJJBY) క్రింద, సంవత్సరానికి రూ. 330/– ప్రీమియం చెల్లించి, రూ. 2 లక్షల వరకు జీవిత భీమా పొందవచ్చును. ఈ భీమా పథకాలు సంవత్సరానికి ఒకసారి రెన్యూ చేయవలసి ఉంటుంది.

3.7 వృద్ధాప్యంలో ఆర్థిక అవసరాల నిమిత్తం, క్రొత్తగా చేరిన ఖాతాదారులందరికీ, భారత ప్రభుత్వంచే హామీ ఇవ్వబడిన పెన్షన్ సదుపాయం – అటల్ పెన్షన్ యోజన (APY), కల్పించబడింది. ఈ పథకం క్రింద, 18–40 సంవత్సరాల చందాదారులు, వారు కట్టిన చందానిబట్టి, 60 సంవత్సరములు పూర్తి అయిన తరువాత, నెలకు రూ. 1,000/– నుండి రూ. 5,000/– వరకు పెన్షన్ పొందవచ్చును.

[2]https://www.pmjdy.gov.in / దయచేసి చూడండి (డిసెంబర్ 2019 నాటికి 37.70 కోట్ల PMJDY ఖాతాలు తెరవబడ్డాయి.)

## నిర్ధిష్ట రంగాలకు / ప్రాంతాలకు సేవలందించుటకు లక్ష్య ఆధారిత విధానం

### ఏ. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థలు (MSMEs)

3.8 సూక్ష్మ / చిన్న / మధ్య తరహా సంస్థలు భారతదేశ ఆర్థిక ప్రగతిని ముందుకు నడిపే యంత్రాలుగా పరిగనించబడ్డాయి. ఈ రంగం దేశ జి.డి.పిలో 31%, ఎగుమతులలో 45%నికి దోహద పడటమే కాకుండా 11.1 కోట్ల నైపుణ్యంగల మరియు పాక్షిక నైపుణ్యతగల కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుచున్నవి. దేశంలోగల దాదాపు 6.33 కోట్ల సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలకు ఋణ సౌకర్యాలు కల్పించడానికి అనేక చర్యలు తీసికోబడ్డాయి. ఈ రంగంపై బ్యాంకర్ల వైఖరిని మార్చి, వారి ఋణ అవసరాలు అవగాహన చేసికొనుటకు, నేషనల్ మిషన్ ఫర్ కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ బ్యాంకర్స్ ఫర్ ఫైనాన్సింగ్ ఎమ్.ఎస్.ఎమ్.ఈ సెక్టర్ (NAMCABS) నెలకొల్పబడింది.

3.9 ఆర్థిక ప్రణాళికలు, నివేదికలు నైపుణ్యతతో సమర్పించడంలో వ్యాపార వ్యవస్థాపకులకు సహాయంచేయడానికి, సర్టిఫైడ్ క్రెడిట్ కౌన్సెలర్ (సి సి సి) పథకం ప్రవేశపెట్టబడింది. బ్యాంకులు వివేకంగా ఋణ నిర్ణయాలు తీసుకోవడానికి ఈ పథకం దోహదం చేస్తుంది.

సులభంగా రుణం పొందడానికి 'ఉద్యామి మిత్ర' మరియు 'పీఎస్‌బి లోన్ ఇన్ 59 మినిట్స్' ('psbloanin59minutes') వంటి వెబ్ పోర్టల్స్ కూడా ప్రారంభించబడ్డాయి. ఎమ్ ఎస్ ఎమ్ ఇలకు చెల్లింపులలో జాప్యాన్ని నివారించడానికి, ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ (TReDS) వేదిక నెలకొల్పబడింది. సూక్ష్మ తరహా సంస్థలకు రూ. 10 లక్షల వరకు, ఆర్థిక సహాయం అందించడానికి, ఏప్రిల్ 2015 లో ప్రధాన మంత్రి ముద్ర యోజన (PMMY) పథకం ప్రవేశపెట్టబడింది. ఎమ్.ఎస్.ఎమ్.ఈ లకు ఋణ మూల్యం తగ్గించడానికి, వడ్డీ ఉపసంహరణ పథకం (Internet Subvention Scheme) ప్రారంభించబడినది.

[3]https://mudra.org.in / చూడండి

## బి. వ్యవసాయము

3.10 భారతదేశపు జి డి పీలో 15 శాతం, ఎగుమతులలో 11 శాతం వ్యవసాయిక ఆర్థిక రంగం నుండి సమకూరుతుంది. వ్యవసాయ రంగం, భారత దేశపు సగం జనాభాకి జీవనోపాధిని కల్పిస్తుంది. బ్యాంకు రుణంలో, ఇతర రంగాలకన్న చెప్పుకోదగ్గ భాగం వ్యవసాయ మరియు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు వెచ్చించడం, ఈ రంగంయొక్క ప్రాధాన్యాన్ని తెలుపుతుంది.

3.11 వ్యవసాయ రంగ ఋణాలకు ఊతమివ్వడానికి, బ్యాంకులకు ప్రాధాన్యతా రంగ పథకం క్రింద రుణ లక్ష్యాలను నిర్దేశించడం తప్పనిసరి చేయడమైనది. ప్రస్తుతం, దేశీయ షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు / 20 కన్నా ఎక్కువ శాఖలుగల విదేశీ బ్యాంకులకు, ఈ లక్ష్యం అడ్జస్టెడ్ నెట్ బ్యాంక్ క్రెడిట్ లో (ANBC) లేక క్రెడిట్ ఈక్వివలెంట్ అమౌంట్ ఆఫ్–బ్యాలెన్స్ షీట్ ఎక్స్పోషర్‌లో 18% (ఏది అధికమయితే అది). ఈ 18% లో, 8 శాతం చిన్న మరియు సన్నకారు రైతులకు కేటాయించబడింది. చిన్న / సన్నకారు రైతులకు రూ. 1.6 లక్షలవరకు, హామీలేని రుణాలు జారీచేయవలసిందిగా, బ్యాంకులకు సూచించడం జరిగింది. బ్యాంకింగ్ వ్యవస్థనుండి, సరైన సమయానికి, చాలినంత రుణం ఒకేచోటునుండి, సులభంగా పొందడానికి, ఆగస్ట్ 1998 లో ఒక క్రొత్త సాధనం – కిసాన్ క్రెడిట్ కార్డ్ (KCC) రివాల్వింగ్ క్యాష్ క్రెడిట్ సదుపాయం, ప్రవేశపెట్టబడింది. ఈ పథకం, కౌలు వ్యవసాయదార్లు (Tenant Farmers), పొలం పత్రాలులేని వ్యవసాయదారులు (Oral Lessees), యజమానితో పంట పంచుకొనే వ్యవసాయదారులకు (Share Croppers) కూడా వర్తిస్తుంది. ఇప్పుడు ఈ పథకం, చేపల పెంపకం, పశుపోషణ రంగాలకు విస్తరించబడింది. ఈ పథకం క్రింద, 5 సం.లకు రుణ పరిమితి జారీచేస్తారు. ప్రతి సంవత్సరము సులభంగా పునరుద్ధరించుకోవచ్చు.

## సి. ఆకాంక్షిత జిల్లాలు (Aspirational Districts)

3.12 రాష్ట్రాల / జిల్లాల పురోగతిలో వ్యత్యాసాలు సరిదిద్దేందుకు, జనవరి 2018 లో, 'ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ ఏస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ అనే కార్యక్రమం' (Transformation of Aspirational Districts) ప్రారంభించబడింది. దీనిద్వారా, ఒక ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం, సామాజిక – ఆర్థిక, కుల జనాభా లెక్కలు, ఆరోగ్య, విద్యా రంగాల నిర్వహణ ప్రాథమిక మౌలిక సదుపాయాలస్థితి మొదలైన కీలక అంశాలను పరిశీలించి, ఎంపిక చేసిన ప్రతి ఆకాంక్షిత

జిల్లాల యొక్క బలాలని గుర్తిస్తుంది. ఈ కార్యక్రమం క్రింద, జిల్లాలు సాధించిన ప్రగతి, వాటి వర్గీకరణ, సామర్థ్యం ఆధారంగా, అవి తక్షణం మెరుగుపడుటకు అవసరమైన అంశాలు గుర్తించడం జరిగింది.

ఈ కార్యక్రమం, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సాహంతో, 28 రాష్ట్రాలలో, 117 జిల్లాలు మెరుగుపరచడానికి కృషి చేస్తుంది. ఈ ప్రయత్నం, వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో, ప్రజలు మరింతగా పాలు పంచుకొనేందుకు తోడ్పడుతుంది. ఆకాంక్షిత జిల్లాల వర్గీకరణ ఈ క్రింది 5 రంగాలలో 49 సూచీల ఆధారంగా జరిగింది. 13 సూచీలద్వారా ఆరోగ్యం మరియు పోషణ (30% వెయిటేజి), 8 సూచీలద్వారా విద్య (30% వెయిటేజి), 10 సూచీలద్వారా వ్యవసాయం మరియు నీటి వనరులు (20% వెయిటేజి), 10 సూచీల ద్వారా ఆర్థిక సమీకృత మరియు నైపుణ్య వికాసం (10% వెయిటేజి) మరియు 7 సూచీలద్వారా ప్రాథమిక మౌళిక సదుపాయాలు (10% వెయిటేజి).

## నియంత్రణా వ్యవస్థ

### (i) బ్యాంకింగ్

3.13 వినియోగదారుల రక్షణ కొరకు, లావాదేవీలలో నిజాయితీ కొరకు, అక్రమాల నిరోధన కొరకు, నియంత్రణ/చట్ట వ్యవస్థలను కాపాడుట కొరకు, అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి.

3.14 ఆర్థిక సమీకృత కార్యక్రమాన్ని, బ్యాంకులు ముందుండి నడిపించే విధానాన్ని, రిజర్వ్ బ్యాంక్ అనుసరించింది. దేశవ్యాప్తంగా – ప్రత్యేకించి బ్యాంకులులేని ప్రదేశాలలో – శాఖలు తెరవాలని, బ్యాంకులు ఆదేశించబడ్డాయి. పర్యవసానంగా, 1990 నుండి 2000 సం.లలో, బ్యాంకు శాఖల సంఖ్య, ఆ తరువాత ఏ టి ఎమ్ ల సంఖ్య, గణనీయంగా పెరిగింది. ఇంతేగాక 2000 జనాభా దాటిన గ్రామాలలో (2009 లో), ఆ తరువాత 2000లకు తక్కువ జనాభా (2012 లో) గల గ్రామాలలోకూడా, శాఖలు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేయవలెనని బ్యాంకులకు సూచించడం జరిగింది. దాని తరువాత, 5000 లకు మించి జనాభా గల గ్రామాలలో, భౌతికంగా బ్యాంకు శాఖలు (brick and mortar branches) తెరవాలని ఆదేశించడం జరిగింది. ఆర్థిక సేవల అందజేత, ప్రాథమిక పొదుపు ఖాతా (BSBDA), బ్యాకింగ్ కరస్పాన్డెంట్ (BC) ద్వారా లావాదేవీలకు ప్రాముఖ్యతనిస్తూ, ఆర్థిక సమీకృత ప్రణాళిక తయారుచేయవలెనని కూడా, బ్యాంకులు ఆదేశించబడ్డాయి.

3.15 ఆర్థిక సమీకృత కార్యక్రమాన్ని బలోపేతం చేయడానికి, బ్యాంకు శాఖలకు అనుమతినిచ్చే విధానాన్ని (RBI సరళతరం చేయడమైనది. దీని ప్రకారం ఒకే స్థిర స్థానం నుండి, బ్యాంకింగ్ కరస్పాండెంట్లు వారానికి 5 రోజులు, 4 గంటల కన్నా ఎక్కువ సమయం పనిచేస్తున్నట్లయితే, వాటిని బ్యాంకుయొక్క భౌతిక బ్రిక్ అండ్ మోర్టార్ శాఖలతో సమానంగా పరిగణిస్తారు. సాంకేతికత వినియోగానికి, సామర్థ్యం పెంపునకు, ప్రారంభ దిశగా రూ. 2000 కోట్ల ఆర్థిక సంఘటిత నిధి (Financial Inclusion Fund) ఏర్పాటు చేయబడింది.

3.16 ఆర్థిక సమీకృత ప్రణాళిక యొక్క విస్తృత వ్యాప్తికి, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2015లో, విభిన్నమైన బ్యాంక్ లైసెన్సులు జారీచేసింది– చిన్న ఫైనాన్స్ బ్యాంకులు (SFBs) మరియు చెల్లింపు బ్యాంకులు (పేమెంట్ బ్యాంక్స్). చిన్న వ్యాపార సంస్థలకు, చిన్న / సన్నకారు రైతులకు, సూక్ష్మ / చిన్న పరిశ్రమలకు, అసంఘటిత

సంస్థలకు (అనార్గనైజెడ్ ఎంటిటీస్) పొదుపు / రుణ సౌకర్యాలు కలిగించుటకు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు స్థాపించబడ్డాయి. అలాగే, వలస కార్మికులకు, అల్పాదాయ వర్గాలకు, చిన్న వ్యాపారస్తులకు మరియు అసంఘటిత సంస్థలకు / ఇతరులకు, చిన్న పొదుపు ఖాతాలు మరియు చెల్లింపు/రెమిటెన్స్ సదుపాయాలు అందించుటకు, చెల్లింపు బ్యాంకులు నెలకొల్పబడ్డాయి.

3.17 బ్యాంకింగ్ కరస్పాండెంట్ (BC) విధానం బలోపేతం చేయడానికి, కాబోయే వినియోగదారులు సమర్థవంతమైన బిసి ని ఎంచుకొనుటకు, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (IBA) ఆధ్వర్యంలో, బిసి రిజిస్ట్రీ ప్రారంభించబడింది. బిసి ల సామర్థ్యం /వారందించే సేవలలో నాణ్యత పెంచడానికి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ (IIBF) ద్వారా, బిసి సర్టిఫికేషన్ కోర్స్ ప్రారంభించబడింది.

### (ii) భీమా

3.18 పైన తెలిపిన భీమా ఉత్పత్తులతో పాటు, భీమా ప్రయోజనాలు / ఆవశ్యకతపై అవగాహన కల్పించి, మరిన్ని భీమా ఉత్పాదనలు (సూక్ష్మ భీమాతో సహా), అదనపు మార్గాలద్వారా (కార్పొరేట్ ఏజంట్లు, సామాన్య సేవా కేంద్రాలు) లభింపచేయుటకు, భీమా రంగంలో4 కీలకమైన చర్యలు తీసికోబడ్డాయి.

3.19 ఇంతేగాక, సాంకేతికత సహకారంతో, వెబ్ అగ్రిగేటర్లు, ఇన్స్యూరెన్స్ రెపాజిటరీలు నెలకొల్పబడ్డాయి. వీటి ద్వారా, భీమా పాలిసీ వివరాలు భద్రపరచి అవసరమైనప్పుడు తిరిగి పొందటమే కాకుండా, ఎలక్ట్రానిక్ మాధ్యమంద్వారా పాలసీ, జారీచేయవచ్చును.

3.20 పాలిసీదారుల ప్రయోజనాలు కాపాడేందుకు, వ్యవస్థపై వారి విశ్వాసం పెంపొందించేందుకు, ఇన్స్యూరెన్స్ అంబుడ్స్‌మన్ వ్యవస్థ నెలకొల్పబడింది. దీనిద్వారా, కష్టం లేకుండా భీమాదారుల ఫిర్యాదులు సత్వరం పరిష్కారమౌతాయి. ఆరోగ్య భీమా సంస్థలు / మధ్యవర్తులనుండి పాలిసీలు పొందినవారి ప్రయోజనాల రక్షణకొరకు, ప్రత్యేక మార్గ దర్శకాలు జారీ చేయబడ్డాయి.

### (iii) పెన్షన్

3.21 జాతీయ పెన్షన్ విధానం (ఎన్ పి ఎస్) లేక ఇతర నియంత్రణ చట్టాల పరిధిలోకిరాని పెన్షన్ పథకాలపై నియంత్రణ కొరకు, పి ఎఫ్ ఆర్ డి ఏ (PFRDA) చట్టం, 2013 క్రింద పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డెవెలప్మెంట్ అథారిటీ (పి ఎఫ్ ఆర్ డి ఏ) 5స్థాపించబడింది. పైన తెలిపిన చర్యలు / ఉత్పత్తులేగాక, వితరణ మార్గాల విస్తరణ, మధ్యవర్తి అధికారుల సామర్థ్యం పెంపు చేయుట, వృద్ధాప్యంలో రాబడి భద్రత, విశ్రాంత జీవన ప్రణాళికలకు సంబంధించి, అనేక చర్యలు తీసికోబడ్డాయి. సాంకేతికత వినియోగించుకొని, చందాదారులకు / సేవా సంస్థలకు ఎన్ పి ఎస్, మరింత సులభంగా అందుబాటులోకి తేబడింది.

[4] మరిన్ని వివరాలకు https://www.irdai.gov.in/ దయచేసి చూడండి

[5] https://pfrda.org.in/ చూడండి

## మార్కెట్ అభివృద్ధి (Market Development)

3.22 నేటి సార్వత్రిక బ్యాంకింగ్ వ్యవస్థ (Universal Banking), ప్రస్తుతం గల వినియోగదారులకు సేవలు అందిస్తున్నా, ప్రత్యేక రంగాలకు మరియు సముచిత విభాగాలకు విభిన్న తరహా బ్యాంకింగ్ సేవలు అవసరం. తదనుగుణంగా, రిజర్వ్ బ్యాంక్, చిన్న ఫైనాన్స్ బ్యాంకులకు (SFBs) / చెల్లింపు బ్యాంకులకు (PBs) 2015 లో, ప్రత్యేక తరహా లైసెన్సులు జారీ చేసింది. ఎస్ ఎఫ్ బిలు / పిబీల సంఖ్య ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలలో పెంచేందుకు, 2017 లో రిజర్వ్ బ్యాంక్, 'శాఖా అనుమతి' మార్గదర్శకాలు సరళీకరించింది. లబ్ధిదారులను ఖచ్చితంగా గుర్తించేందుకు, వారికి ప్రయోజనాలు రెండుసార్లు అందకుండా, మోసాలకు మరియు లీకేజీలకు తావులేకుండా, జనవరి 1, 2013 తేదీన రిజర్వ్ బ్యాంక్ 'ప్రత్యక్ష ప్రయోజన బదిలీ' (DBT), పద్ధతిని ప్రారంభించింది. మొదటి విడతలో, 43 జిల్లాలలో డి బి టి ప్రవేశపెట్టబడి, తరువాత మరొక 78 జిల్లాలకు పొడిగించబడింది. ఈ పథకం, ఉపకార వేతనాలు, స్త్రీ, శిశు, కార్మిక సంక్షేమాలకు సంబంధించిన, 27 పథకాలకు వర్తింప చేయబడింది. డిసెంబర్ 2014 నుండి దేశ వ్యాప్తంగా మరింత విస్తరించబడింది. ఎంపిక చేసిన 300 జిల్లాల్లో, 7 క్రొత్త ఉపకార వేతన పథకాలు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGNREGA), గుర్తించబడిన 300 జిల్లాలలో ఆధార్ నమోదు పెంపుతో డి బి టి (DBT) పరిధిలోకి తేబడ్డాయి.

3.23 జన్ ధన్ ఖాతాలు, ఆధార్ బయోమెట్రిక్ ఐడి, మరియు మొబైల్ (JAM) , అన్ని సంక్షేమ పథకాల ప్రయోజనం, (అన్ని రాష్ట్రాలలో / కేంద్రపాలిత ప్రాంతాలలో) డి బి టి ద్వారా అందించుటకు ఎంతో తోడ్పడ్డాయి. డి బి టి అమలువల్ల, ప్రభుత్వం నుండి ప్రజలకు (G2P) సొమ్ము సమర్థవంతంగా, ప్రభావ వంతంగా, పారదర్శకంగా, బాధ్యతతో బదిలీచేయుటకు వీలయింది.

## మౌలిక సదుపాయాలు పటిష్ఠం చేయుట (Strengthening Infrastructure)

3.24 చెల్లింపు విధానానికి సంబంధించి ఎట్టి వ్యవస్థనైనా స్థాపించి / నిర్వహించడానికి పేమెంట్ అండ్ సెటిల్మెంట్ సిస్టమ్స్ చట్టం, 2007 ప్రకారం, రిజర్వ్ బ్యాంక్ అనుమతి అవసరం. ఆర్ టి జి ఎస్ (RTGS) వంటి అధిక మొత్తం చెల్లింపు వ్యవస్థలు, ఎన్ ఇ ఎఫ్ టి (NEFT) వంటి చిల్లర చెల్లింపు వ్యవస్థలు రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుండగా ఇతర చిల్లర చెల్లింపు ఉత్పత్తులు (సి.టి.ఎస్, ఏ.ఇ.పి.ఎస్, ఎన్.ఏ.సి.హెచ్, యు.పి.ఐ, ఐ.ఎమ్.పి.ఎస్ మొ. వి) నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI) నిర్వహిస్తుంది. ఈ చిల్లర చెల్లింపు విధానాలు జనాదరణ పొందడంతో, డిజిటల్ లావాదేవీలు ఎన్నో రెట్లు పెరిగాయి.

3.25 నకలు / నకిలీ గుర్తింపులు నివారించేందుకు, భారత దేశంలోని ప్రతి పౌరుడికీ బయోమెట్రిక్స్ తో జోడించిన, విశిష్ట గుర్తింపు సంఖ్య (UID) 'ఆధార్' జారీచేసేందుకు, విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రాధికార సంస్థ (UIDAI) నెలకొల్పబడింది. ఇంతవరకు యు ఐ డి ఏ ఐ (UIDAI) , 120 కోట్ల భారత పౌరులకు 'ఆధార్' సంఖ్యలు జారీ చేసింది. ఈ సాంకేతికతద్వారా, పెద్ద మొత్తంలో ప్రయోజనాలు, ప్రత్యక్షంగా బ్యాంక్ ఖాతాలకు బదిలీ చేయడం ద్వారా (DBT), పేదవర్గాల ఆర్థిక స్థితి మెరుగుచేయడానికి వీలు కలిగింది.

[6]https://dbtbharat.gov.in / దయచేసి చూడండి

[7]https://uidai.gov.in / దయచేసి చూడండి

3.26 జాతీయ పరపతి రిజిస్ట్రీ (పి సి ఆర్ (PCR), పబ్లిక్ క్రెడిట్ రిజిస్ట్రీ) కలిగి ఉండడంవల్ల ఈ క్రింది ప్రయోజనాలు సమకూరుతాయి: బ్యాంకులచే సత్వర పరపతి అంచనా మరియు వెల నిర్ధారణ నష్టభయ ఆధారంగా సమర్థవంతంగా కౌంటర్-సైక్లికల్ ప్రొవిషనింగ్ (చట్టరీత్యా అవసరమైన మొత్తంకన్న అధిక ప్రొవిషనింగ్) చేయుట, పర్యవేక్షణ / సత్వర దిద్దుబాటు చర్యలు చేపట్టుట, ఒత్తిడికి లోనయిన రుణాల పునర్వ్యవస్థీకరణ.

3.27 ఎమ్ ఎస్ ఎమ్ ఈ (MSME) లకు చెల్లింపులలో జాప్యం సమస్యను పరిష్కరించడానికి, ట్రేడ్ రిసీవబుల్స్ డిస్కౌంటింగ్ సిస్టమ్ (TReDS), అమలుకు రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలు నిర్దేశించింది. ఎలక్ట్రానిక్ బిల్ ఫ్యాక్టోరింగ్ ఎక్స్ఛేంజీల ద్వారా (Electronic Bill Factoring Exchanges) ఎలక్ట్రానిక్ మాధ్యమంలో బిల్లులు అంగీకరించి, వేలం వేసి, ఎమ్ ఎస్ ఎమ్ ఈ లకు ఆలస్యం లేకుండా సొమ్ము చెల్లించవచ్చు. రు. 50 కోట్ల టర్నోవర్ మించిన అన్ని కంపెనీలు, టి ఆర్ ఈ డి ఎస్ (TReDS)లో తప్పనిసరిగా నమోదుకావాలని, భారత ప్రభుత్వం నిర్దేశించింది.

## సత్వరంగా సేవల అందింపు (last mile delivery)

3.28 సేవల అందింపులో జాప్యాన్ని నివారించుటకు, బ్యాంకులు బిజినెస్ కరస్పాండెంట్లను / బిజినెస్ ఫెసిలిటేటర్లను నియమించుటకు, 2006లో రిజర్వ్ బ్యాంక్ అనుమతినిచ్చింది, దీనితో ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజి (ICT) ఆధారంగా చవకగా సేవలందించడానికి వీలయింది. ఆర్థిక సమీకృత ప్రణాళిక మరింత విస్తరించుటకు, సెప్టెంబర్ 2018 లో, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (IPPB) స్థాపన, మరొక ముఖ్యమైన అడుగు. తపాలా విభాగం సహాయంతో, ఐ పి పి బి, 1.55 లక్షల పోస్ట్ ఆఫీసులు, 3 లక్షల పోస్ట్ మెన్, గ్రామీణ డాక్ సేవకుల ద్వారా ఆర్థిక సమీకృత కార్యక్రమాలు మరింత ముందుకు తీసుకు వెళ్ళడానికి దోహదపడ్డాయి.

8https://www.rbi.org.in/Scripts/bs_viewcontent.aspx?Id=3504 మరియు
https://www.rbi.org.in/Scripts/FS_PressRelease.aspx?prid+48405&fn+9 మరియు
9 https://www.ippbonline.com/ చూడండి

## ఆర్థిక అక్షరాస్యత మరియు అవగాహన

3.29 దేశ ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంపొందించడానికి, ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలకు / బ్యాంకుల గ్రామీణ శాఖలకు రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతి సంవత్సరమూ, ఒకేసమయంలో ఆర్థిక సప్తాహం (FL Week) నిర్వహించాలని, బ్యాంకులకు సూచించింది. బ్యాంకులు, సామాజిక వర్గాల భాగస్వామ్యంతో, ఆర్థిక అక్షరాస్యత వృద్ధిచేయడానికి, బ్లాకు స్థాయిలో 'ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలు' నెలకొల్పబడ్డాయి. స్కూలు పాఠ్యక్రమంలోకూడా ఆర్థిక అక్షరాస్యత చేర్చడానికి, రాష్ట్ర ప్రభుత్వాలతో, నేషనల్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (NCERT) తో చర్చలు కొనసాగుతున్నాయి. ఇంతేగాక, ఆర్ బి ఐ, సెబీ,ఐ ఆర్ డి ఏ ఐ మరియు పి ఎఫ్ ఆర్ డి ఏ (RBI, SEBI, IRDAI & PFRDA) వంటి ఆర్థిక రంగ నియంత్రణా సంస్థలచే, జాతీయ ఆర్థిక అక్షరాస్యతా శిక్షణ కేంద్రం (NCFE) స్థాపించబడినది. ఈ సంస్థ, ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత వ్యాప్తికి, సమన్విత ప్రయాస చేయుటకు, కంపెనీల చట్టం 2013, సెక్షన్ (8) క్రింద నెలకొల్పబడింది.

## వినియోగదారుల సంరక్షణ

3.30 ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ బలోపేతంచేయడానికి, ఆర్ బి ఐ, ఐ ఆర్ డి ఏ ఐ మరియు పి ఎఫ్ ఆర్ డిఏ (RBI, IRDAI & PFRDA) లచే ఒక అంబుడ్స్‌మన్ వ్యవస్థ నెలకొల్పబడింది. సెబీ (SEBI) కూడా, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (SCORES) ప్రారంభించింది.

## సవాళ్ళు

3.31 ఆర్థిక సమీకృత కార్యక్రమాన్ని బలోపేతంచేయడానికి వివిధ భాగస్వాములు అనేక ప్రయత్నాలు చేస్తున్నా, ఇంకా అనేక తీవ్రమైన అవరోధాలు ఉన్నాయి. వీటిని సరిదిద్దడానికి, విధానకర్తలు సమర్థవంతమైన పర్యవేక్షణద్వారా సమన్వయ కృషి చేయవలసిఉంది.

1. **మౌలిక సదుపాయాల కొరత** (Inadequate Infrastructure): పరిమిత భౌతిక సదుపాయాలు, పరిమితమైన రవాణా సౌకర్యాలు, తగినంత శిక్షణలేని సిబ్బంది మొదలగునవి హిమాలయ / ఈశాన్య ప్రాంతాలలో, లోతట్టు / దూరమైన ప్రదేశాలలోగల వినియోగదారులు ఆర్థికసేవలు పొందడానికి అవరోధాలుగా ఉన్నాయి.

2. **బలహీనమైన అనుసంధానత** (Poor Connectivity): సాంకేతికత వినియోగం పెరుగుతున్నప్పటికీ, దేశంలోని కొన్ని ప్రాంతాలలో అనుసంధానత (Connectivity) లేకపోవడం కారణంగా ఆర్థిక సేవల లభ్యతలో అసమానతలు కలుగుతున్నాయి. ఆర్థిక సేవా సంస్థలు, వినియోగదారులకు త్వరితంగా సేవలందించుటకు, సాంకేతికత ఒక వారధి వంటిది. ఫిన్–టెక్ సంస్థలు, ఈ సమస్యకు మంచి పరిష్కారం. లోతట్టు, గ్రామీణ ప్రాంతాలలో టెలీ / ఇంటర్ నెట్ వసతులు వృద్ధిచేసి, దేశవ్యాప్తంగా అనుసంధానించుటద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు.

3. **సౌకర్యం మరియు ఔచిత్యం** (Convenience and Relevance) : వినియోగదారులను చేర్చుకొనేందుకు, దీర్ఘమైన / కష్టతరమైన విధానాలు అడ్డువస్తాయి. ఉత్పత్తులు అర్థంచేసుకోవడానికి కష్టంగా, క్లిష్టతరంగా ఉండి, వినియోగదారుల అవసరాలకు పనికిరానప్పుడు (ఆదాయం స్థిరంగా లేని సందర్భాలలో), ఈ సమస్య మరింత కఠినమౌతుంది.

4. **సామాజిక–సాంప్రదాయిక అడ్డంకులు** (Socio-cultural Barriers) : కొన్ని వర్గాల ప్రజలలో, వారి విలువలు / నమ్మకాలు, ఆర్థిక సేవల వినియోగాన్ని సమ్మతించవు. ఈ అడ్డంకుల కారణంగా, కొన్ని ప్రదేశాలలో, ఇంకా స్త్రీలు, ఆర్థిక నిర్ణయాలు తీసికొనే లేక ఆర్థిక సేవలు పొందుకునే అవకాశం, స్వేచ్ఛ ఇప్పటికీ లేదు.


5. **ఉత్పత్తుల వినియోగం** (Product usage) : ఆర్థిక సమీకృతంలో ప్రత్యేక లక్ష్యాలను ఉద్దేశించడం కారణంగా, సూక్ష్మ భీమా, పెన్షన్ వంటి వాటితో సహా ప్రాథమిక ఆర్థిక సేవల లభ్యత పెరిగింది. వినియోగదారులు సంపూర్ణ ప్రయోజనాలని పొందేందుకు, అధిక లావాదేవీలద్వారా సేవా సంస్థలు

లాభం పొందడానికి, ఈ ఖాతాల వినియోగం మరింత పెంచవలసిన అవసరం ఉంది. నైపుణ్యాలు పెంచడం ఉపాధి కల్పన, ప్రభుత్వ సొమ్ము బదిలీలు డిజిటలైజ్ చేయడం, కార్డుల వినియోగం పెంచడానికి అవసరమయినన్ని స్వైప్ మిషన్లు ఏర్పాటు చేయడం (acceptance infrastructure), ఆర్థిక అక్షరాస్యత పెంచడం, వినియోగదారుల రక్షణకు పటిష్ఠమైన వ్యవస్థ ఏర్పాటు చేయడం వంటి చర్యలద్వారా, ఆర్థిక సేవల వినియోగం పెంచవచ్చును.

6. **చెల్లింపుల వ్యవస్థ** (Payment Infrastructure) : ప్రస్తుతం,చిన్నమొత్తం చెల్లింపు ఉత్పత్తులు అనగా – సి.టి.ఎస్, ఏ.ఇ.పి.ఎస్, ఎన్.ఏ.సి.హెచ్, యు.పి.ఐ, ఐ.ఎమ్.పి.ఎస్ (CTS, AEPS, NACH, UPI, IMPS) - చాలావరకు, జాతీయ, ప్రైవేట్, విదేశీ బ్యాంకులు కలిపి నెలకొల్పిన నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (NPCI) నిర్వహిస్తోంది. ఎన్.పి.సి.ఐ, కంపెనీల చట్టం 2013, సెక్షన్ (8) క్రింద ఏర్పాటుచేయబడిన కంపెనీ. నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించుటకు, పోటీ పెంచుటకు, ఆర్థిక స్థిరత్వం దృష్ట్యా, చిల్లర చెల్లింపుల రంగంలో అధికార కేంద్రీకృతం తగ్గించుటకు, మరికొన్ని చెల్లింపు సంస్థలను ప్రోత్సహించవలసిన అవశ్యకత ఉంది.

# IV వ్యూహాత్మక లక్ష్యాలు

**చిత్రము 4.1 - జాతీయ ఆర్థిక సమీకృత ప్రణాళికకు వ్యూహాత్మక స్తంభాలు**




వినియోగదారులకు వివిధ ప్రాథమిక ఆర్థిక సేవలు అందించుటే ధ్యేయంగా, భారతదేశానికి అనువైన మార్గదర్శక లక్ష్యాలు రూపొందించబడ్డాయి. ఈ అధ్యాయంలో, వాటి వివరాలు, అవి సాధించుటకు కార్యచరణ ప్రణాళికలు, సిఫారసులు చర్చించబడ్డాయి.

**సుస్థిరమైన ఆర్థిక సంఘటితంకొరకు సాంకేతికత ఆసరాగా చేసుకొనుట మరియు వివిధ భాగస్వాములు ఉమ్మడిగా పనిచేయుట**

**4.1 ప్రతి వినియోగదారునికి ఆర్థిక సేవల లభ్యత**

ప్రతి గ్రామానికి,కనీసం 5 కి.మీ.పరిధిలో, అధికారిక ఆర్థిక సేవా సంస్థ ఉండాలి. వినియోగదారులను చేర్చుకొనే సమయంలో, సులభమైన డిజిటల్ ప్రక్రియ వినియోగించాలి. క్రమేపీ, కాగితరహిత వాతావరణం సృష్టించాలి.

ఆర్థిక సంఘటితం, సఫలమవడానికి, ప్రజలందరికీ ఆర్థిక సేవలు అందుబాటులోకి తేవడం ప్రధానం. గత ఐదేళ్ళలో, ప్రత్యేకించి 2014 లో, పి ఎమ్ జె డి వై (PMJDY) ప్రారంభించిన నాటినుంచి, దేశంలో ఆర్థిక సేవా కేంద్రాల సంఖ్య పెరిగింది. అయినప్పటికీ ఈశాన్యప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలు మరియు ఆకాంక్షిత జిల్లాలలో వినియోగదారులకు సమర్థవంతంగా మరియు పారదర్శకంగా ఆర్థిక సేవలు అందించడానికి సేవాకేంద్రాల సంఖ్య పెంచవలసిన ఆవశ్యకత ఉంది.

**సిఫారసు**

**ఆర్థిక సంఘటిత సార్వజనిక వ్యాప్తి కొరకు, సేవలు సజావుగా అందించుటకు, సేవా / సంపర్క కేంద్రాలకు, ధృడమైన డిజిటల్ మౌలిక వ్యవస్థను పొందుపరచడం ఎంతో అవసరం. వినియోగ-దారులకు సమర్థవంతంగా మరియు పారదర్శకంగా ఆర్థిక సేవలందించడానికి డిజిటల్ ఆర్థిక సేవా వ్యవస్థను, కో-ఆపరేటివ్ బ్యాంకులకు, ప్రత్యేక బ్యాంకులకు (చెల్లింపు బ్యాంకులు, చిన్న ఫైనాన్స్ బ్యాంకులు) ఇతర బ్యాంకింగేతర సంస్థలకు (ఉదా: ఎరువుల దుకాణాలు, స్థానిక ప్రభుత్వ సంస్థలు / పంచాయితీలు, చౌక ధర దుకాణాలు, సామాన్య సేవా కేంద్రాలు, విద్యా సంస్థలు మొదలగు వాటికి) విస్తరింపచేయాలని సిఫారసు చేయడమైనది. బ్యాంకింగ్ కరస్పాండెంట్ నెట్ వర్క్ బలోపేతంచేయడానికి, వారి వేతనాలు, నగదు ఆధారిత హామీలు, నగదు పరిమితులు మొదలైన అంశాలు క్రమబద్ధీకరించవలెను.**

**కార్యచరణ ప్రణాళిక మరియు దాటవలసిన మైలురాళ్ళు**

- **మార్చి 2020 :** పర్వత ప్రాంతాలలో, 500ల గడప గలిగిన ప్రతి గ్రామానికి 5 కి. మీ. పరిధిలో బ్యాంకింగ్ సేవలు లభ్యమయ్యేలా, షెడ్యూల్డ్ వాణిజ్య/చెల్లింపు/చిన్న ఫైనాన్స్ బ్యాంకుల ఔట్ లెట్లు వ్యాప్తిచేయుట.

- **మార్చి 2022 :** టైర్ II నుండి టైర్ VI కేంద్రాలలో నగదు రహిత డిజిటల్ లావాదేవీలు ప్రాచుర్యం పొందడానికి తగిన మౌలిక వసతులు కల్పించుట.

- **మార్చి 2024 :** ఆర్థిక-సాంకేతిక రంగంలో పురోగతిని వినియోగించుకొని, ఆర్థిక సేవా సంస్థలు, వినూత్నమైన 'యాప్‌లు' (Apps) కనుగొని, ప్రతి వయోజనుడు మొబైల్ ఫోన్ ద్వారా ఆర్థిక సేవలు పొందుటకు ప్రోత్సహించుట.

- **మార్చి 2024 :** వినియోగదారుల ప్రాథమిక పరిచయ ప్రక్రియ (customer onboarding) వారి సమ్మతితో పంచుకొన్న వివరాల ఆధారంగా (consent-based architecture) డిజిటల్ సేవలను పెంచే దిశగా ముందుకు పోవుట.

**4.2 ప్రాథమిక ఆర్థిక సేవలు కూర్పుగా అందించుట (Basic Bouquet of Financial Services)**

అర్హత కలిగి సిద్ధంగా ఉన్న ప్రతి వయోజనుడికి ప్రాథమిక పొదుపు ఖాతా, రుణసౌకర్యం, మైక్రో, లైఫ్ మరియు నాన్-లైఫ్ భీమా సదుపాయం, పెన్షన్ సదుపాయం మరియు మదుపు ఉత్పత్తులు, అన్నీ కూర్చిన ఆర్థికసేవలు కల్పించవలెను.

ఆర్థిక సమీకృత జాతీయ కార్యక్రమం – పి ఎమ్ జె డి వై (PMJDY), ప్రతి వయోజనుడికి, అన్ని ప్రాథమిక ఆర్థిక సేవలు సామూహికంగా అందించుటకు వీలయే, మౌలిక సదుపాయాలు సృష్టించింది. అయితే, పి ఎమ్ జె డి వై ఖాతాదారులకు భీమా, పెన్షన్, రుణసౌకర్యాలు కల్పించుటకు ఇంకా ప్రయత్నం చేయడం అవసరం.

**సిఫారసు**

**బ్యాంకులు, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ప్రాథమిక ఆర్థిక సేవలన్నీ కూర్చి, ఫిన్-టెక్, BC (బ్యాంకు మిత్ర)ల నెట్ వర్క్ ఉపయోగించి ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. బ్యాంకులు విస్తృతశ్రేణి ఆర్థిక ఉత్పత్తులు, – జీవిత / (non life) భీమా, పెన్షన్, మ్యూచువల్ ఫండ్ల సదుపాయాలు వినియోగదారులకు అందించేందుకు వీలుగా (BC) బ్యాంకు మిత్ర సామర్థ్యాలు వృద్ధిచేయవలెను.**

**కార్యాచరణ ప్రణాళిక మరియు దాటవలసిన మైలురాళ్ళు**

- **మార్చి 2020 :** పి ఎమ్ జె డి వై (PMJDY) లో చేరి, అర్హత కలిగి సిద్ధంగా ఉన్న అందరు వయోజనులను (ఇటీవలే ఉద్యోగం చేపట్టిన యువకులతో సహా), పి జె జె బి వై (PJJBY) , పి ఎమ్ ఎస్ బి వై (PMSBY) వంటి భీమా పథకాలలోనూ, ఎన్ పి ఎస్ (NPS) , ఏ పి వై (APY) వంటి పెన్షన్ పథకాలోనూ చేర్చవలెను.

- **మార్చి 2020 :** నేరుగా గాని, గుర్తింపు పొందిన సంస్థల ద్వారాగాని, బ్యాంకు మిత్రల (BC) సామర్థ్యం పెంపొందించుట.

- **మార్చి 2022 :** అధికారిక ఆర్థిక సంస్థలు, పౌరులందరి రుణదరఖాస్తులు పరిశీలించడానికి అనువుగా, జాతీయ పరపతి రిజిస్ట్రీ (పబ్లిక్ క్రెడిట్ రిజిస్ట్రీ), పూర్తిగా పనిచేసేలా చేయుట.

## 4.3 జీవనోపాధికి మరియు నైపుణ్యాల పెంపునకుగల మార్గాలు

ఆర్థిక వ్యవస్థకు క్రొత్తవారు, అర్హత / కోరిక కలిగి, జీవనోపాధి పొందుటకు / నైపుణ్యాల వృద్ధికి నిర్దేశించిన కార్యక్రమాలలో పాల్గొనదలిస్తే, ప్రభుత్వం నిర్వహిస్తున్న అటువంటి కార్యక్రమాల వివరాలు వారికి తెలిపి, ఆదాయం పెంచుకొనుటకు తోడ్పడవలెను.

ఉపాధి కల్పన ద్వారా ప్రజలను, పేదరికపు కోరలనుండి విముక్తి చేయవచ్చునని ప్రపంచవ్యాప్తంగా గుర్తించిన విషయమే. బ్యాంకులు / ప్రభుత్వం / నైపుణ్యాభివృద్ధి సంస్థల సమన్వయ సహకారాలతో, ఆర్థిక వ్యవస్థకు క్రొత్తవారికి, ప్రభుత్వ ఉపాధి కల్పన / నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను గూర్చి తెలుపవలెను.

**సిఫారసు**

**ఉపాధికల్పన, నైపుణ్యాభివృద్ధికి బహుముఖ ప్రయత్నాలు అవసరం. క్రొత్తగా ఆర్థిక వ్యవస్థలో చేరిన వారికి జాతీయ గ్రామీణజీవనోపాధి కార్యక్రమం (NRLM), జాతీయ నగర జీవనోపాధి కార్యక్రమం (NULM), ప్రధాన మంత్రి నైపుణ్య వికాస యోజన (PMKVY) పథకాలు / ఇతర రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాల గురించి, సమగ్ర సమాచారం అందించి సహాయపడవలెను.**

**కార్య ప్రణాళిక మరియు దాటవలసిన మైలురాళ్ళు**

- **మార్చి 2020 :** ఆర్థిక వ్యవస్థకు క్రొత్తవారు, ఖాతా తెరిచే సమయంలో, ఆర్ ఎస్ ఈ టి ఐలు (RSETI) , ఎన్ ఆర్ ఎల్ ఎమ్ (NRLM), ఎన్ యు ఎల్ ఎమ్ (NULM), పి ఎమ్ కే వి వై (PMKVY) వంటి కార్యక్రమాల వివరాలు తెలియచేయవలెను. ఈ కార్యక్రమాలలో చేరుటకు ఇష్టపడ్డ నిరుద్యోగ యువత / స్త్రీల వివరాలు, నైపుణ్యాభివృద్ధి / ఉపాధి కల్పన కేంద్రాలతో పంచుకోవలెను.

- **మార్చి 2022 :** ఆర్థిక వ్యవస్థలో క్రొత్తగా చేరిన స్వయం సహాయక సంఘాలు / సూక్ష్మ సంస్థలను నడిపించేందుకు, ఆర్థిక అక్షరాస్యత నిర్వహణ నైపుణ్యాలు పరపతి మరియు మార్కెట్ల మధ్య సంబంధం గురించి వారికి తెలియచెప్పాలి. ఈ విషయమై, సామాజిక వర్గాలు / బ్యాంకులు/ ప్రభుత్వేతర సంస్థల ప్రయత్నాలు కేంద్రీకృతం చేయుటకు, జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ (National Skill Development Mission) కృషిచేయవలెను.

## 4.4 ఆర్థిక అక్షరాస్యత మరియు శిక్షణ

విద్యార్థులు, యువకులు, స్త్రీలు, క్రొత్త పనివారు / వ్యాపారస్తులు, గృహస్థులు, పదవీ విరమణ కాబోయేవారు, విశ్రాంత ఉద్యోగులు మొ.వారు, సులభంగా అర్థం చేసుకునే విధంగా, శ్రవణ–దృశ్య కార్యక్రమాలు / పుస్తకాలు – ప్రత్యేకంగా రూపొందించాలి. ఇవి ఆర్థిక వ్యవస్థలో చేరే క్రొత్తవారికి కూడా ఉపయోగపడతాయి.

భారత ప్రభుత్వం, భారతీయ రిజర్వ్ బ్యాంక్ తీసికొన్న ఆర్థిక సమీకృత చర్యల కారణంగా, బ్యాంక్ శాఖల / ఖాతాల సంఖ్య పెరిగింది. వినియోగదారులు, వారి ఖాతాలను లాభదాయకంగా ఉపయోగించుకొని, ఆర్థికస్థితి మెరుగుచేసుకోవడానికి, ఆర్థిక అక్షరాస్యత తప్పనిసరి. ప్రారంభంలో, ఆర్థిక అక్షరాస్యత బ్యాంకులచే ప్రాచుర్యంలోనికి తేబడినా, క్రమేణా వివిధ భాగస్వాములచే, విభిన్న సామాజిక వర్గాలకు అవసరమైన ఆర్థిక పరిజ్ఞానం అందించడానికి అనేక ఇతర చర్యలు తీసికోబడ్డాయి.

**సిఫారసు**

**సజీవమైన ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక అక్షరాస్యత / శిక్షణ, వెన్నెముక వంటివి గనుక, వీటిని పెంపొందించడానికి, నిరంతర కృషి అవసరం. అట్టడుగు స్థాయినుండి ఆర్థిక అక్షరాస్యత కలుగచేయడానికి, ఎస్ ఎల్ బి సి (SLBC), / డి సి సి (DCC) / డి ఎల్ ఆర్ సి (DLRC)లను వినియోగించుకొని, ఆర్ బి ఐ (RBI), నాబార్డ్ (NABARD), ఎన్ ఆర్ ఎల్ ఎమ్ (NRLM) మార్గదర్శకులు, ప్రభుత్వేతర సంస్థలు, పి ఏ సి (PAC)లు, ఎస్ హెచ్ జీ (SHG)లు, వ్యవసాయదారుల సంఘాలు మొ. వ్యవస్థలన్నీ సమన్వయంగా కృషి చేయాలి.**

**కార్యాచరణ ప్రణాళిక మరియు దాటవలసిన మైలురాళ్ళు :**

- **మార్చి 2021 :** జాతీయ ఆర్థిక ఆక్షరాస్యతా కేంద్రం (NCFE) వివిధ ఆర్థిక అక్షరాస్యత అంశాలపై, శ్రవణ – దృశ్య కార్యక్రమాలు, చేతి పుస్తకాలు మొ.నవి తయారుచేయవలెను. ఈ పాఠ్యాంశాలు విద్యార్థులు, యువకులు, స్త్రీలు, క్రొత్త ఉద్యోగస్తులు / వ్యాపారస్తులు, వయోవృద్ధులు మొదలగు వారికోసం, వేరు వేరుగా రూపొందించాలి.

- **2019–2024 :** విషయజ్ఞానమేగాక, వివిధ సదుపాయాలను డిజిటల్ కియాస్కులు, మొబైల్ అప్లికేషన్ల ద్వారా వినియోగించుకొనే పరిజ్ఞానంకూడా అందించడంపై దృష్టి సారించాలి.

- **మార్చి 2024 :** దేశంలోని ప్రతి బ్లాకుకు ఆర్థిక అక్షరాస్యతా కేంద్రాలను విస్తరించుట.

## 4.5 వినియోగదారుల రక్షణ మరియు ఫిర్యాదుల పరిష్కారం

వినియోగదారులకు ఫిర్యాదులు పరిష్కరించేందుకు ఏర్పాటుచేయబడ్డ వ్యవస్థలగురించి తెలియపరచాలి. వినియోగదారుల బయో-మెట్రిక్ మరియు డెమోగ్రాఫిక్ వివరాలు, వారి గోప్యతకు భగ్నం లేకుండా భద్రపరచాలి.

అసంఖ్యాకమైన క్రొత్త వినియోగదారులు, డిజిటల్ ఆర్థిక సేవలు ఉపయోగించడంవల్ల, క్లోనింగ్, హ్యాకింగ్, ఫిషింగ్, విషింగ్, స్మిషింగ్, ఫార్మింగ్, మాల్వేర్లవల్ల ప్రమాదం వాటిల్లుతోంది. వీటిని నివారించుటకు, పటిష్ఠమైన వినియోగదారుల రక్షణవ్యవస్థ చాలా ప్రాముఖ్యమైనది. వివియోగదారుల రక్షణవ్యవస్థలో, డాటా మరియు సమాచార రక్షణ/ సైబర్ సెక్యూరిటీ, శ్రద్ధవహించవలసిన నూతన అంశాలు.

**సిఫారసు**

**ఆర్థిక వ్యవస్థ, మదుపరులనుండి వ్యవస్థాపకులకు,మూలధనాన్ని చేర్చే మార్గం మరియు వ్యక్తుల లావాదేవీలు, ఆర్థిక అవసరాలను తీరుస్తుంది కాబట్టి, వ్యవస్థపై నమ్మకమనేది అత్యంత కీలకమైన విషయం. అందువల్ల, వినియోగదారుల ఫిర్యాదులు పరిష్కరించడానికి, వివిధ స్థాయిలలో, శక్తివంతమైన వ్యవస్థ కలిగి ఉండడం ఆవశ్యకం. అంతర్గత తనిఖీలలో, బ్యాంకులలో ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థయొక్క సామర్థ్యం కూడా పరిశీలించాలని సూచిస్తున్నాము (ఇంటర్నల్ ఆంబుడ్స్ మన్ స్కీమ్).**

**కార్యాచరణ ప్రణాళిక మరియు దాట వలసిన మైలురాళ్ళు**

- **మార్చి 2020 :** ఆర్థిక సేవాసంస్థల, అంతర్గత ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ యొక్క సమర్థత పెంచుట.
- **మార్చి 2021 :** ఆర్థిక రంగంలోని అందరు భాగస్వాములపై ఫిర్యాదు చేయుటకు, ఫిర్యాదుల స్థితి వాకబుచేయుటకు, ఫిర్యాదుల పోర్టల్ / మొబైల్ ఆప్ రూపొందించుట.
- **మార్చి 2022 :** బ్యాంకింగ్, సెక్యూరిటీలు, భీమా మరియు పెన్షన్ రంగాల ఫిర్యాదులకు సంబంధించి సహాయంకొరకు, ఉచిత, ఫోన్ నంబరు వినియోగంలోనికి తెచ్చుట.
- **మార్చ్ 2022 :** ఫిర్యాదుల పరిష్కారానికి, నియంత్రణ వ్యవస్థల మధ్య సమన్వయానికి దోహదంచేసే పోర్టల్ ఏర్పాటుచేయుట.

## 4.6 సమర్థవంతమైన సమన్వయం

స్థానికంగా ఆర్థిక సమీకృతాన్ని వేగవంతం చేయడానికి ప్రభుత్వం, నియంత్రణా వ్యవస్థలు, ఆర్థిక సేవా సంస్థలు, టెలికాం సేవల నియంత్రకులు, నైపుణ్య శిక్షణా సంస్థలు మొదలైన కీలక భాగస్వాముల మధ్య ఫలవంతమైన సమన్వయం సాధించుటపై నిరంతరము దృష్టి పెట్టాలి. వినియోగదారులు నిరంతరాయంగా సేవలను ఉపయోగించుకునేలా బిసి ల సమర్థత పెంచుట, గ్రామీణస్థాయిలో చెల్లింపు విధానాలకు అనువైన వాతావరణం కల్పించుటవంటి చర్యల ద్వారా, ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలను సమీకృత పరచి, డిజిటల్ మాధ్యమంలో ఆర్థిక లావాదేవీలు జరుపుట / సేవలందించుట సులభతరంచేయాలి.

సమర్థవంతమైన సమన్వయం కారణంగా / భారతదేశంలో ఆర్థిక సమీకృతం చాలా పురోగమించింది. బ్యాంకుల నేతృత్వంలో గల ఆర్థిక సమీకృతం క్రమంగా టెలికాం సేవలు అందించేవారు మరియు ఫిన్‌టెక్ కంపెనీల పాత్రతో సమగ్ర వృద్ధి సాధించింది.

**సిఫారసు**

**భారత దేశపు పరిమాణం, వైవిధ్యత కారణంగా ఆర్థిక సమీకృత విధాన కర్తలు, లక్ష్యాలు సాధించుటకు సమన్వయంతో కృషి చేయడం అవసరం. ఎస్ ఎల్ బి సి (SLBC) / డి సి సి (DCC) / బి ఎల్ బి సి (BLBC) వంటి వేదికలు, వివిధ భాగస్వాముల కార్యకలాపాలు సమన్వయం చేస్తున్నా, ప్రతి సభ్యునికి ప్రత్యేకమైన బాధ్యతలు అప్పగించి, ఈ వేదికలద్వారా సంపూర్ణమైన ప్రయోజనాలు పొందాలి. ఇంతేగాక, స్థానికంగా ఆర్థిక సమీకృతాన్ని వేగవంతం చేయడానికి సాంకేతికత ద్వారా సమన్వయం సాధించి, చిన్న వేదికలను స్థాపించి ప్రణాళికల తయారీ వికేంద్రీకరించవలెను.**

**కార్యాచరణ ప్రణాళికలు మరియు దాటవలసిన మైలురాళ్ళు**

- **ప్రణాళికా కాలం 2019-24 :** ప్రభుత్వం / నియంత్రకులు / ఆర్థిక సేవా సంస్థలు / సామాజిక వ్యవస్థలు (civil society) - ప్రతి భాగస్వామికి, వారి బాధ్యతలు, వారినుండి ఆశించే ఫలితాలు స్పష్టంగా తెలియచేయాలి. లీడ్ బ్యాంక్ పథకం 2019 లో 50 ఏళ్ళు పూర్తి చేసుకొంటున్నది గనుక, ఆశయాలు, కార్య ప్రణాళికలు, సాధించవలసిన లక్ష్యాలు సమీక్షించి, అమలుపరచవలెను.

- **మార్చి 2022 :** జియో-స్పేషియల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో సాధించిన అభ్యున్నతి వినియోగించుకొని ఆకాంక్షిత జిల్లాలు, ఈశాన్య ప్రాంతాలు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో, ఆర్థిక సమీకృత రంగంలో ప్రగతిని పర్యవేక్షించుటకు, విధానం అభివృద్ధి పరచుట. ఈ మొత్తం సమాచారం ఒకే దగ్గర లభించటానికి వీలుగా ఒక ఏకీకృత పట్టికను (GLS-Dash Board) రూపొందించుట.

# V సిఫారసులు

ఈ అధ్యాయం యొక్క సారాంశం మరియు వివిధ కీలక అంశాల క్రింద పేర్కొన్న లక్ష్యాల సాధనకు సూచించబడిన కార్య ప్రణాళికలు తిరిగి సంగ్రహంగా చర్చించబడ్డాయి.

## 5.1 అందరికీ ఆర్థిక సేవల అందుబాటు (Universal Access to Financial Services)

- బ్యాంకుల శాఖలు, బి సి (BC) ఔట్ లెట్లు, మైక్రో ఏ టి ఎమ్ (ATM) లు, పి ఓ ఎస్ (POS)లు అనుసంధానించి, తొడుగా ఇంటర్‌నెట్ వసతి, విద్యుత్ సరఫరా కల్పించి, దేశంలోని డిజిటల్ మౌలిక వ్యవస్థ విస్తరింపచేయుట అవసరం. అందరు భాగస్వాముల సమన్వయంతో, డిజిటల్ ప్రక్రియద్వారా వినియోగదారులను చేర్చుకొనే వ్యవస్థ కల్పించాలి.

- ప్రజలను సక్రమ ఆర్థిక వ్యవస్థ వైపు మళ్లించి, డిజిటల్ చెల్లింపులు అంగీకరించే దిశగా ప్రోత్సహించవలెను. సాంప్రదాయిక బ్యాంక్ కేంద్రాలు మాత్రమేగాక, కో-ఆపరేటివ్ బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, చిన్న రుణ బ్యాంకులు, ఎరువుల దుకాణాలు, చవక ధరల దుకాణాలు, స్థానిక ప్రభుత్వ సంస్థలు, పంచాయితీలు, సామాన్య సేవాకేంద్రాలు, విద్యా సంస్థలవంటి ఇతర సంస్థలుకూడా, డిజిటల్ లావాదేవీలు పారదర్శకంగా జరిపేవిధంగా ప్రోత్సహించవలెను.

- బిసి (BC)ల వేతనాలు, నగదు హామీలు / నగదు నిర్వహణలో సమస్యలు, రవాణాలో ఉన్న నగదుకు భీమా లేకుండుట, బిసి ల పనితీరుకు ప్రతిబంధకాలు కల్పిస్తాయి. వీటిని సకాలంలో పరిష్కరించవలెను.

## 5.2 ప్రాథమిక ఆర్థిక సేవలు కూర్పుగా అందించుట (Providing Basic Bouquet of Financial Services)

- బ్యాంకులు వారి ప్రస్తుత ఉత్పత్తులను, ఎప్పటికప్పుడు సమీక్షించి, వినియోగదారుల అవసరాలకుతగ్గ ఉత్పత్తులు రూపొందించాలి.

- ఫిన్-టెక్, బిసి నెట్‌వర్క్‌ల ద్వారా, సత్వరంగా సేవలు అందించాలి.

- బిసి లు సామర్థ్యం పెంచుకొని, ఆవశ్యకమైన సర్టిఫికేట్లు పొందటానికి విస్తృత శ్రేణి ఆర్థిక ఉత్పత్తులు అందించటానికి ప్రోత్సాహకాలు కల్పించవలెను.

## 5.3 జీవనోపాధికి మరియు నైపుణ్యాల పెంపునకు అవకాశాలు (Access to Livelihood and Skill Development)

- ఆర్థిక సమీకృత ప్రణాళిక వ్యాప్తిచేయుటకు, జాతీయ గ్రామీణ జీవనోపాధి మరియు నగర జీవనోపాధి కార్యక్రమ లక్ష్యాలను సమీకృతం చేయాలి.

- ఆర్ ఎస్ ఇ టి ఐ (RSETI), ఎన్ ఆర్ ఎల్ ఎమ్ (NRLM), ఎస్ ఆర్ ఎల్ ఎమ్(SRLM), ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజనలు (PMKVY) నిర్వహిస్తున్న జీవనోపాధి కల్పన / నైపుణ్య వికాస కార్యక్రమాల ద్వారా బ్యాంకులు, ఇతర ఆర్థిక సేవా సంస్థల మధ్య బంధం నెలకొల్పవలెను.

## 5.4 ఆర్థిక అక్షరాస్యత మరియు శిక్షణ (Financial Literacy and Education)

- ఆర్థిక ఉత్పత్తుల గురించిన వివరాలు– వారి అవసరాలకు దాని అనుగుణ్యత, వెల మరియు దానిమీద రాబడి గురించి వినియోగదారులకు, సులభమైన భాషలో బోధపరచవలెను.

- ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహించుటలో, నాబార్డ్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు (LDM), డిస్ట్రిక్ట్ డెవెలప్మెంట్ మేనేజర్లు(DDM), రిజర్వ్ బ్యాంక్ లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్లు (LDO), జిల్లా మరియు స్థానిక యంత్రాంగం, బ్లాకు స్థాయి అధికారులు, ఎన్ జి ఒ (NGO)లు, ఎస్ హెచ్ జీ (SHG)లు, బిసి లు (BC), వ్యవసాయదారుల సంఘాలు, పంచాయితీలు, గ్రామ స్థాయి కార్యకర్తలు మొదలైన ప్రాథమిక స్థాయి అధికారుల మధ్య సమన్వయం అవసరం.

## 5.5 వినియోగదారుల రక్షణ మరియు ఫిర్యాదుల పరిష్కారం (Customer Protection and Grievance Redressal)

- బ్యాంకులు, ఫిర్యాదులు సత్వరం పరిష్కరించుటకు, వివిధ స్థాయిలలో ఏర్పరచిన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు దోహదపడతాయి.

- ఫిర్యాదుల పరిష్కారానికి, నియంత్రణ సంస్థలమధ్య సమన్వయంకొరకు ఒక 'పోర్టల్' ఏర్పాటుచేయవలెను.

## 5.6 సమర్థవంతమైన సమన్వయం (Effective Co-ordination)

- లీడ్ బ్యాంక్ పథకం క్రింద పనిచేయుచున్న వ్యవస్థలు – ఎస్ ఎల్ బి సి (SLBC) / డి సి సి (DCC) / బి ఎల్ బి సి (BLBC) – క్షేత్ర స్థాయిలో ప్రణాళికా లక్ష్యాలు సాధించుటకు బలోపేతం చేయవలెను.

- సాంకేతిక పురోగతిని, డిజిటల్ డ్యాష్ బోర్డ్ / ఎమ్ ఐ ఎస్ పర్యవేక్షణకు వినియోగించి, భాగస్వాముల మధ్య సమన్వయాన్ని పెంచుట.

- సోషల్ ఆడిట్ వంటి సాధనాలతో, ఆర్థిక సంఘటిత కార్యక్రమాలను వేగవంతం చేయడానికి, ప్రణాళికా రచన / అభివృద్ధి పథకాల వికేంద్రీకరణను ప్రోత్సహించి, గ్రామ పంచాయితీలు / సామాజిక వ్యవస్థలు / ప్రభుత్వేతర సంస్థలు కలిసి పనిచేసే ఒక వేదిక కల్పించవలెను.

పైన పేర్కొన్న సిఫారసుల అమలును మార్చి 2021 లో సమీక్షించి, అవసరమైన దిద్దుబాటుచర్యలు తీసికోవలెను.

# VI ఆర్థిక సమీకృత రంగంలో సాధించిన ప్రగతిని కొలుచుట

6.1 ఆర్థిక సమీకృత విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించడంద్వారా, సాధించిన ప్రగతిని అంచనావేసి, భాగస్వాములు / విధాన కర్తలు సవాళ్ళని అధిగమించేందుకు, సమన్వయ చర్యలు తీసికొనుటకు వీలవుతుంది. ఫైనాన్షియల్ స్టెబిలిటీ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ (FSDC), ఆర్థిక సమీకృత మరియు అక్షరాస్యతలకు బాధ్యత వహించే, శిఖరాగ్ర సంస్థ. FSDC సబ్-కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పబడిన టెక్నికల్ గ్రూప్ ఆన్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అండ్ ఫైనాన్షియల్ లిటెరసీద్వారా (TGFIFL), ఈ బాధ్యత నిర్వహిస్తుంది. ఆర్థిక సమీకృత సలహా సంఘం (FIAC), ఇతర లక్ష్యాలతోబాటు, ఆర్థిక సమీకృత విధానాలను సమీక్షిస్తుంది. రాష్ట్ర స్థాయిలో, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ (SLBC), ఆర్థిక సమీకృత మరియు అభివృద్ధికి సంబంధించిన పర్యవేక్షణ మరియు సమన్వయం గురించి చర్చించే ఉన్నత వేదిక.

6.2 ఆర్థిక సమీకృత రంగంలో సాధించిన ప్రగతిని పరిమాణాత్మకంగా కొలిచే సూచీల రూపకల్పనకు, విభిన్న విధానాలు, సాధనాలపై విస్తృతమైన పరిశోధనలు జరుగుతున్నాయి. జి 20 ఆర్థిక సమీకృత సూచీల ఆధారంగా, ప్రతి దేశం, వారికి అనువైన సూచీలు, లక్ష్యాలు నిర్ణయించుకోవచ్చు. అభివృద్ధిని అంచనావేయుటకు, ప్రపంచవ్యాప్తంగా, ఐ ఎమ్ ఎఫ్ (IMF) యొక్క ఫైనాన్షియల్ ఏక్సెస్ సర్వే ప్రపంచ బ్యాంక్, గ్లోబల్ ఫిన్డెక్స్ డాటాబేస్ మరియు ఎంటర్ప్రైజ్ సర్వేల గణాంకాలను, ప్రధానంగా వినియోగిస్తారు.

6.3 రిజర్వ్ బ్యాంక్, భారత దేశంలో ఆర్థిక సమీకృత ప్రణాళికలు, ప్రాధాన్య రంగ రుణాలు, అల్పసంఖ్యాక వర్గాలకు రుణాలు, వివిధ ప్రభుత్వ పథకాలలో సాధించిన ప్రగతి గురించిన గణాంకాలు సేకరిస్తుంది. దీనికి అదనంగా, నాబార్డ్, గ్రామీణ సహకార / ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులనుండి, వివరాలు సేకరిస్తుంది. ఇతర ఆర్థిక రంగ నియంత్రకులు, వారు నియంత్రించే సంస్థలనుండి వివరాలు సేకరిస్తాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వాలుకూడా, ఆర్థిక సమీకృత సూచీలు తయారుచేస్తాయి.

6.4 భవిష్యత్తులో విధాన రూపకల్పనకు వీలుగా, అర్థవంతమైన గణాంకాలు సేకరించుటకు, ఈ క్రింది విధానాలు పాటించవలెను.

1. ఆటోమేటెడ్ డాటా ఎక్స్ట్రాక్షన్ పద్ధతి ద్వారా నిల్వచేసిన డాటాను నేరుగా వ్యవస్థలనుండి సేకరించవలెను. దీని వల్ల సులువైన పద్ధతిలో, మానవ జోక్యం లేకుండా, ఖచ్చితమైన వివరాలు పొందుట వీలవుతుంది.

2. ఆర్థిక రంగ నియంత్రకులందరూ సేకరించిన డాటా, డిజిటల్ ఎమ్ ఐ ఎస్ (MIS) డాష్ బోర్డ్ రూపంలో సమర్పించాలి. దీనివల్ల డాటాను విశ్లేషించి, ఆర్థిక సమీకృత ప్రగతికి, ప్రాథమిక స్థాయిలోని ఆటంకాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టవచ్చు.


3. లింగపరంగా విభజించబడి, నమ్మకమైన మరియు అంతర్జాతీయంగా పోల్చదగిన సమాచారం, స్త్రీలకు ఆర్థిక సేవలు అందించడంలో అంతరాలు తగ్గించే విధానాలను రూపొందించడానికి కీలకం. ఇంతేగాక, స్త్రీలకు ఆర్థిక సేవల అందుబాటుకు సంబంధించి, ప్రస్తుతం ఉన్న ప్రాంతీయ వ్యత్యాసాలు అవగాహన చేసికొనడం వల్ల, స్త్రీలు వారి కుటుంబ ఆదాయాన్ని ఆర్థిక శ్రేయస్సుకొరకు వినియోగించగలిగే విధానాలు రూపొందించవచ్చు.

6.5 ఆర్థిక సమీకృత ప్రగతి, సాధారణంగా (అందుబాటు, వినియోగం, నాణ్యత) ఈ మూడు కీలక ప్రమాణాలద్వారా కొలవబడుతుంది.

## చిత్రము 6.1 ఆర్థిక సమీకృత ప్రగతిని కొలుచుట

**ఆర్థిక సమీకృత కొలమానం**

కీలక అంశాలతో (parameters) ఆర్థిక సమీకృత రంగంలో అభివృద్ధిని అంచనావేయడం, సరైన విధాన నిర్ణయాలు రూపొందించుటకు అత్యవసరం.





- సేవాకేంద్రాలు (భౌతిక)
- సేవా కేంద్రాలు (డిజిటల్)

- అధికారిక బ్యాంక్ ఖాతాలు
- అధికారిక సంస్థలనుండి (Formal Institutions) రుణం పొందిన వయోజనులు
- భీమా గల వయోజనులు
- నగదు రహిత మరియు మొబైల్ లావాదేవీలు
- ఖాతా వినియోగంలో తరచుదనం
- నగదు బదిలీలు (రెమిటెన్సెస్)

- ఆర్థిక అక్షరాస్యత మరియు సమర్థత
- ఫిర్యాదుల పరిష్కారం


6.6 ఆర్థిక సేవల, అందుబాటు సూచీలు – బ్యాంకింగ్ ఔట్ లెట్స్, (బ్యాంక్ బ్రాంచీలు, బి సి (BC) ఔట్ లెట్లు), ఆటోమేటెడ్ టెల్లర్ మిషన్లు (ATM), పాయింట్ ఆఫ్ సేల్స్ (POS) కు సంబంధించిన వివరాలు తెలుపుతాయి. వీటిని భౌగోళికంగా (ఉదా: 1,000 చ.కి.మీటర్లకు బ్యాంకింగ్ ఔట్ లెట్ల సంఖ్య) లేక జనాభాపరంగా (1,00,000 మంది జనాభాకు గల బ్యాంకింగ్ ఔట్ లెట్ల సంఖ్య) ఉపయోగిస్తారు. సాధారణంగా, ఈ వివరాలు ప్రభుత్వం, నియంత్రకులనుండి సేకరించబడతాయి.

## చిత్రము 6.2 ఆర్థిక సేవల లభ్యతకు కొలమానమైన స్థూల విస్తృత సూచికలు




6.7 వినియోగ సూచీలు, నిర్దిష్ట వినియోగదారులు, ఆర్థిక సేవలను ఏవిధంగా ఉపయోగించుకొంటున్నారో తెలుపుతాయి. ఖాతాల సంఖ్య, ఆర్థిక ఉత్పత్తులు మొదలగు వాటి వివరాలు, ఆర్థిక సేవా సంస్థల నుండి వివిధ ఉత్పత్తుల, సేవల వినియోగం గురించిన వివరాలు ఖాతాదారుల సర్వే, స్పందనలనుండి సేకరించబడతాయి.

## 6.3 ఆర్థిక సేవల వినియోగం కొలుచుటకు స్థూల సూచీలు




6.8 నాణ్యతా సూచీలు, వినియోగదార్లు, వారికి నచ్చిన విధంగా ఆర్థిక సేవలు ఉపయోగించుకొనుటకు తోడ్పడతాయి. ఉదా: ఆర్థిక అక్షరాస్యత / సామర్థ్యం, వినియోగదారులు సరైన నిర్ణయాలు తీసికోవడానికి సహాయపడతాయి. నాణ్యతలేని సేవలవల్ల, వినియోగదారునికి అసంతృప్తి కలిగి, వారు ఆర్థిక వ్యవస్థకు దూరంగా ఉండిపోతారు. నాణ్యతా ప్రమాణాలు మనిషిని బట్టి మారుతూ ఉంటాయి గనుక, దీని కొలమానం స్పష్టంగా నిర్వచించబడి ఉండాలి. సేవల నాణ్యత నిర్ణయించుటకు, ఆర్థిక అక్షరాస్యత మరియు సమర్థత, సందేశాలలో స్పష్టత మరియు పారదర్శకత, వినియోగదారుల సంతృప్తి, ఫిర్యాదుల సత్వర పరిష్కార విధానాలు ప్రమాణాలుగా, తీసికోవచ్చు.

## 6.4 ఆర్థిక సేవల నాణ్యత కొలుచుటకు విస్తృత సూచీలు




### 1 1 ఆర్థిక అక్షరాస్యత మరియు సమర్థత

ఆర్థిక విజ్ఞాన స్కోరు : (a) ద్రవ్యోల్బణం (b) వడ్డీ రేటు (c) చక్ర వడ్డీ (d) డబ్బు భ్రమ (e) నష్టాన్ని నివారించుటకు విస్తరణ (f) భీమా యొక్క అసలైన ప్రయోజనం, మొదలైన ప్రాథమిక ఆర్థిక అంశాలపై సరైన జవాబుల ఆధారంగా ఇచ్చిన గణిత సంఖ్య.




### 2 2. ఫిర్యాదుల పరిష్కారం

అధికారిక అంతర్గత / బాహ్య వివాదాల పరిష్కార విధానం యొక్క సమర్థత, ఈ క్రింది అంశాల ఆధారంగా నిర్ణయించబడుతుంది:

i) ఫిర్యాదుల సంఖ్య

ii) పరిష్కరించబడిన ఫిర్యాదుల సంఖ్య

## 6.9 ఆర్థిక సమీకృత సూచీల ఉదాహరణ

| క్రమ సంఖ్య | వర్గము | సూచీ | సూత్రము |
|---|---|---|---|
| అందుబాటు | | | |
| 1 | భౌతిక సేవా కేంద్రాలు | 100,000 వయోజనులకు గల బ్యాంకింగ్ ఔట్ లెట్స్ | $\frac{\text{మొత్తం బ్యాంకింగ్ ఔట్‌లెట్ల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x1,00,000 |
| 2 | | 100,000 వయోజనులకు గల ఏ టి ఎమ్ లు | $\frac{\text{మొత్తం ఏ టి ఎమ్ ల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x1,00,000 |
| 3 | | దేశవ్యాప్తంగా 100,000 వయోజనులకుగల డిపాజిటరీ పార్టిసిపెంట్ సర్వీస్ సెంటర్లు | $\frac{\text{మొత్తం డిపాజిటరీ పార్టిసిపెంట్ సర్వీస్ సెంటర్ల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x1,00,000 |
| 4 | | 100000 వయోజనులకుగల మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లు | $\frac{\text{మొత్తం మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య 100000}}$ x1,00,000 |
| వినియోగం | | | |
| 5 | అధికారిక బ్యాంకింగ్ సౌకర్యం/ అందుబాటుగల వయోజనులు | పొదుపుఖాతాగల వయోజనుల శాతం (Adults) | $\frac{\text{పొదుపుఖాతాగల వయోజనుల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x100 |
| 6 | అధికారిక బ్యాంకింగ్ సౌకర్యం/ అందుబాటుగల స్త్రీలు | పొదుపుఖాతాగల స్త్రీల శాతం (Women) | $\frac{\text{పొదుపుఖాతాగల స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం స్త్రీల సంఖ్య}}$ x100 |
| 7 | అధికారిక బ్యాంకింగ్ సౌకర్యం/ అందుబాటుగల ఎమ్ ఎస్ ఎమ్ ఇలు | బ్యాంకు ఋణ సౌకర్యంగల ఎమ్ ఎస్ ఎమ్ ఇ ల శాతం MSME | $\frac{\text{బ్యాంకు ఋణ సౌకర్యంగల ఎమ్ ఎస్ ఎమ్ ఇల సంఖ్య}}{\text{మొత్తం ఎమ్ ఎస్ ఎమ్ ఇల సంఖ్య}}$ x100 |
| 8 | అధికారిక బ్యాంకింగ్ సౌకర్యం/ అందుబాటుగల వ్యవసాయ రంగం | బ్యాంకు ఋణ సౌకర్యంగల ఎస్ ఎమ్ ఎఫ్ ల శాతం SMFs | $\frac{\text{బ్యాంకు ఋణ సౌకర్యంగల ఎస్ ఎమ్ ఎఫ్‌ల సంఖ్య}}{\text{మొత్తం ఎస్ ఎమ్ ఎఫ్‌ల సంఖ్య}}$ x100 |
| 9 | పెన్షన్ సౌకర్యంగల వయోజనులు | పెన్షన్ పొందుతున్న (ఎన్ పి ఎస్ మరియు ఏ పి వైతో సహా) వయోజనుల శాతం | $\frac{\text{పెన్షన్ ఖాతాలుగల వయోజనుల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x100 |

| | | | |
|---|---|---|---|
| **10** | జీవిత భీమా సౌకర్యంగల వయోజనులు | జీవిత భీమా సౌకర్యం కలిగియున్న వయోజనుల శాతం | $\frac{\text{జీవిత భీమా సౌకర్యం కలిగియున్న వయోజనుల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x100 |
| **11** | ఇతర భీమా సౌకర్యంగల వయోజనులు | ఇతర భీమా సౌకర్యం గల వయోజనుల శాతం | $\frac{\text{ఇతర భీమా సౌకర్యంగల వయోజనుల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x100 |
| **12** | రుణ ఉత్పత్తిగల వయోజనులు | బ్యాంకులనుండి రుణ సౌకర్యంగల వయోజనుల శాతం | $\frac{\text{రుణ సౌకర్యంగల వయోజనుల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x100 |
| **13** | మ్యూచువల్ ఫండ్ సౌకర్యంగల వయోజనులు (ఫోలియోస్) | మ్యూచువల్ ఫండ్ సౌకర్యంగల వయోజనుల (ఫోలియోస్) శాతం | $\frac{\text{మ్యూచువల్ ఫండ్ సౌకర్యంగల వయోజనులు (ఫోలియోస్)}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x100 |
| **14** | డి మ్యాట్ ఖాతాలుగల వయోజనులు | డి మ్యాట్ ఖాతాలుగల వయోజనుల శాతం | $\frac{\text{డి మ్యాట్ ఖాతాలుగల వయోజనుల సంఖ్య}}{\text{మొత్తం వయోజనుల సంఖ్య}}$ x100 |
| **15** | పెన్షన్ సౌకర్యం గల స్త్రీలు | పెన్షన్ సౌకర్యం గల (ఏ పి వై మరియు ఎన్ పి ఎస్ తో సహా) స్త్రీల శాతం | $\frac{\text{పెన్షన్ సౌకర్యం గల స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం స్త్రీల సంఖ్య}}$ x100 |
| **16** | భీమా సౌకర్యం గల స్త్రీలు | భీమా సౌకర్యం గల స్త్రీల శాతం | $\frac{\text{భీమా సౌకర్యం గల స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం స్త్రీల సంఖ్య}}$ x100 |
| **17** | ఇతర భీమా సౌకర్యం గల స్త్రీలు | ఇతర భీమా సౌకర్యం గల స్త్రీల శాతం | $\frac{\text{ఇతర భీమా సౌకర్యంగల స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం స్త్రీల సంఖ్య}}$ x100 |
| **18** | రుణ సౌకర్యంగల స్త్రీలు | అధికారిక రుణ సౌకర్యం గల స్త్రీల శాతం | $\frac{\text{రుణ సౌకర్యంగల స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం స్త్రీల సంఖ్య}}$ x100 |

| | | | |
|---|---|---|---|
| **19** | మ్యూచువల్ ఫండ్ ఉత్పత్తులు (ఫోలియోస్) గల స్త్రీలు | మ్యూచువల్ ఫండ్ ఉత్పత్తులు (ఫోలియోస్) గల స్త్రీల శాతం | $\frac{\text{మ్యూచువల్ ఫండ్ ఉత్పత్తులు (ఫోలియోస్) గల స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం స్త్రీల సంఖ్య}} \times 100$ |
| **20** | డీమ్యాట్ ఖాతాగల స్త్రీలు | డీమ్యాట్ ఖాతాగల స్త్రీల శాతం | $\frac{\text{డీమ్యాట్ ఖాతాగల స్త్రీల సంఖ్య}}{\text{మొత్తం స్త్రీల సంఖ్య}} \times 100$ |
| **నాణ్యత** | | | |
| **21** | ఆర్థిక అక్షరాస్యత మరియు సమర్థత | ఆర్థిక విజ్ఞానం స్కోర్ (a) ద్రవ్యోల్బణం (b) వడ్డీ రేట్ (c) చక్ర వడ్డీ (d) డబ్బు భ్రమ (e) నష్టాన్ని నివారించుటకు విస్తరణ (f) బీమాయొక్క అసలైన ప్రయోజనం మొదలైన ప్రాథమిక ఆర్థిక అంశాలపై సరి అయిన జవాబుల మొత్తం | నిర్ణీత కాల 'డిప్ స్టిక్' సర్వేల నిర్వహణ ద్వారా |
| **22** | ఫిర్యాదుల పరిష్కారం | అధికారిక అంతర్గత / బాహ్య వివాదాల పరిష్కార విధానం ఆధారంగా, ఈ క్రింది అంశాల అంచనా<br>i) ఫిర్యాదుల సంఖ్య<br>ii) పరిష్కరించబడిన ఫిర్యాదుల సంఖ్య<br>iii) ఫిర్యాదుల వర్గీకరణ<br>iv) ఫిర్యాదుల పరిష్కారానికి తీసికొనే సగటు సమయం | బ్యాంకింగ్ అంబుడ్స్ మెన్ మరియు బ్యాంకుల నుండి సేకరించిన వివరాల ఆధారంగా |

### అధ్యయనాలు / సర్వేల నిర్వహణ

6.10 ఆర్థిక సేవా సంస్థలనుండి వివరాలు సేకరించడమేగాక, వినియోగదారుల అభిప్రాయాలు / వ్యాఖ్యలు తెలిసికోవడం అవసరం. గ్లోబల్ ఫిన్ డెక్స్ డిమాండ్ సైడ్ డాటా, ఎంటర్ ప్రైజ్ సర్వే ఆఫ్ ద వరల్డ్ బ్యాంక్, ది ఫిన్ స్కోప్, ది ఇంక్లూసిక్స్ ఆఫ్ క్రిసిల్, (Global Findex Demand Side Data, Enterprise Survey of the World Bank, The Finscope, the Inclusive of CRICIL) మొదలైన అనేక సంస్థలు డిమాండ్ సైడ్ సర్వేలు జరుపుతాయి. ఈ సర్వేలు జాతీయ స్థాయిలో, ఆర్థిక సమీకృత ప్రగతిని సూచించినా, ప్రాంతీయ అసమానతలు, స్థానిక ప్రత్యేకతల అవగాహనకొరకు, ప్రాంతీయ సర్వేలు రూపొందించవలెను.

6.11 మొదటిగా, ఆర్థిక సంఘటితం పెంపొందించడానికి, వివిధ భాగస్వాములు చేస్తున్న ప్రయత్నాలకు అడ్డువస్తున్న సమస్యలు గుర్తించుటకు, ఒక ప్రాథమిక సర్వే జరపాలి. సర్వేలో, ఈ క్రింది సమస్యలు పరిశీలించాలి:

a) ఖాతా తెరుచుటలో, రుణ సౌకర్యం పొందుటలో, మైక్రో ఇన్స్యూరెన్స్, పెన్షన్, ఇన్వెస్ట్‌మెంట్ మరియు చెల్లింపు సౌకర్యాలు వినియోగించుకొనుటలో, ఎదురుపడే సవాళ్ళు

b) డిజిటల్ ఆర్థిక సేవల వినియోగంలో సమస్యలు

c) ఆర్థిక సేవా సంస్థల వైఖరి

d) ఆర్థిక ఉత్పత్తిగురించిన పూర్తి అవగాహన (నియమ నిబంధనలతో సహా)

e) వినియోగదారుల హక్కులపై అవగాహన

f) ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

g) ఆర్థిక ఉత్పత్తుల వినియోగంలోగల సంతృప్తి.

## VII తుది పలుకు

7.1 ఈ పత్రంలో ఆర్థిక సమీకృత ప్రగతి పథంలో అడ్డువస్తున్న ప్రధాన సమస్యలు వెలుగులోకి తేబడ్డాయి. ఇంతేగాక వచ్చే 5 ఏళ్లలో స్థిరమైన ఆర్థిక సమీకృతాన్ని సాధించడానికి సలహాలు, సూచనలు ఇవ్వబడ్డాయి.

7.2 బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలేగాక, భాగస్వాములు, సామాజిక వర్గాలు ఎంతో ప్రయాస చేయాలి. అందువల్ల, ప్రజలందరికీ ఆర్థిక సేవలందించుట మాత్రమేగాక, వినియోగదారులకు ముఖ్యమైన సేవలు కూర్పుగా అందించుట, ప్రణాళికలో ప్రథమ యత్నాలుగా భావించడం జరిగింది. రాబోయే కొన్ని సంవత్సరాలలో, సర్వ వ్యాప్తంగా భౌతిక / డిజిటల్ అనుసంధానత కారణంగా, భాగస్వాములు చేస్తున్న ప్రయత్నాలు సఫలమౌతాయని ఆశ. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా ఆర్థిక ఉత్పత్తులు రూపొందించుట / అందించుట, ఆర్థిక అక్షరాస్యత, వినియోగదారుల భద్రత బలోపేతం చేయుట కొరకు చర్యలపై, వివిధ అధ్యాయాలలో చేసిన సూచనల అమలుపై దృష్టి సారించవలెను. ప్రభుత్వ, పి ఎమ్ జె డి వై పథకం వల్ల సాధించిన విజయాన్ని , ఆర్థిక సేవాసంస్థలు (ప్రైవేట్ తో సహా), వినియోగదారులకు మెరుగైన సేవలు / ఐచ్ఛికాలు కల్పించే దిశగా, మరింత ముందుకు తీసుకువెళ్లాలి.

7.3 డిజిటల్ ఆర్థిక సమీకృతం, ఫిన్–టెక్ పాత్రల గురించి మాట్లాడనిదే, ఆర్థిక సమీకృతంపై ఏ విధాన చర్చలు సంపూర్ణం కావు. గత కొన్ని ఏళ్లుగా, జన్ ధన్ – ఆధార్– మొబైల్ త్రయం వల్ల భారత దేశం ఎన్నో ప్రయోజనాలు పొందింది. కానీ, డిజిటల్ సేవల వినియోగం, యాక్సెస్ పాయింట్ల సంఖ్య పెంపు / మెరుగైన మౌలిక వ్యవస్థ / డిజిటల్ లావాదేవీలకు ఆమోదం, సమ్మతి / గోప్యత సూత్రాలపై ఆధారపడిన సురక్షిత వ్యవస్థ కల్పించడంద్వారా, డిజిటల్ మాధ్యమంలో లావాదేవీలు చేయుటకు యోగ్యమైన వాతావరణం కల్పించుటకు తగిన చర్యలు అవసరం. రాబోయే కాలంలో, ఫిన్–టెక్ ఎంతో పురోగతి చెందుతుంది. నియంత్రకులు, సేవా సంస్థలు, డిజిటల్ మాధ్యమంలో వ్యవహారాలు జరిపే వినియోగదారులు, ఈ మార్పుకు సంసిద్ధంగా ఉండాలి. అందువల్ల, మొదటిగా, డిజిటల్ మాధ్యమంలో చేరిన క్రొత్త ఖాతాదారులకు అక్షరాస్యత, అవగాహన కల్పించాలి.

7.4 హేతుబద్ధంగా, శాస్త్రీయంగా ఆర్థిక సమీకృత పురోగతిని అంచనావేయడం మరువరాదు. దీనికి, కేవలం సేవా ప్రదాతలనుండి వివరాలు సేకరిస్తే చాలదు. సర్వేలు జరిపి, వినియోగదారుల అభిప్రాయాలు సేకరించి, 'బిగ్ డాటా సెట్లను' వినియోగించి 'గ్రాన్యులర్ డాటా' విశ్లేషించి, ఆర్థిక సేవల విస్తరణ మరియు వినియోగం, సమగ్రంగా పరిశీలించాలి. నిర్దిష్ట వర్గాలకు అందించే ఆర్థిక సేవల నాణ్యత పరిశీలించడం ద్వారా, ప్రజల ఆర్థిక శ్రేయస్సు మీద ఆర్థిక సమీకృత విధానాలు ఏవిధంగా ప్రభావితం చూపాయో గ్రహించవచ్చు.

# (Bibliography)


1. About PFRDA. (2018, October 09). Retrieved from Pension Fund Regulatory and Development Authority Website: http://www.pfrda.org.in/

2. DFS, M. o. (2018, October 09). Continuation of PMJDY beyond 14 August 2018. Retrieved from PMJDY: https://www.pmjdy.gov.in/files/E-Documents/Continuation_of_PMJDY.pdf

3. DFS, Ministry of Finance. (2018, October 09). PMJJBY. Retrieved from Department ofFinancial SErvices, Ministry of Finance, GoI: https://financialservices.gov.in/insurance-divisions/ Government Sponsored-Socially-Oriented-Insurance-Schemes/Pradhan-Mantri-Jeevan-Jyoti-Bima Yojana(PMJJBY)

4. DFS, Ministry of Finance. (2018, October 09). PMSBY. Retrieved from Department of FinancialServices, Ministry of Finance, Government of India: https://financialservices.gov.in/insurancedivisions / Government-Sponsored-Socially-Oriented-Insurance-Schemes/Pradhan-Mantri-Suraksha-Bima-Yojana(PMSBY)

5. DFS, Ministry of Finance, GoI. (2014, August). Mission Document- PMJDY. Retrieved fromPMJDY: https://www.pmjdy.gov.in/files/E-Documents/PMJDY_BROCHURE_ENG.pdf

6. Giridhar, G., James, K., Kumar, S., Sivaraju, S., Alam, M., Gangadharan, K.,... Gupta, N. (2017).Caring for Our Elders: india Ageing Report 2017. New Delhi, India: United Nations PopulationFund. Retrieved October 09, 2018, from https://india.unfpa.org/sites/default/files/pub-pdf/India%20Ageing%20Report%20-%202017%20%28Final%20Version%29.pdf

7. Home- Sustainable DevelopmentGoals. (2018, August 09). Retrieved fromUNDP: http://www.undp.org/content/undp/en/home/sustainable-development-goals.html

8. RBI. (2015, December 28). Report of the Committee on Medium Term Path on FinancialInclusion. Retrieved from https://rbidocs.rbi.org.in/rdocs/PublicationReport/Pdfs / FFIRA27F4530706A41A0BC394D01CB4892CC.PDF

9. RBI. (2018, October 09). Chapter IV-Credit Delivery and Financial Inclusion; Annual Reportof RBI 2017-18. Retrieved from RBI: https://www.rbi.org.in/scripts/AnnualReportPublications.aspx?Id=1231

10. SIDBI. (2018, October 09). Certified Credit Counsellors. Retrieved from SIDBI UdyamiMitra:https://udyamimitra.in/Home/CCC

11. Social Protection Advisory Service, World Bank. (2018, October 09). world Bank PensionReform Primer-The World Bank Pension Conceptual Framework. Retrieved from worldbank.org: http://siteresources.worldbank.org/INTPENSIONS/Resources/395443-1121194657824 / PRPNoteConcept_Sept2008.pdf

12. Universal Financial Access 2020. (2018, October 09). Retrieved from World Bank Website:http://www.worldbank.org/en/topic/financialinclusion/brief/achieving-universal-financial-accessby-2020

13. Welfare, M. o. (2018, October 09). Institutional credit to small farmers- Press InformationBureau. Retrieved from Press Information Bureau: http://pib.nic.in/newsite/PrintRelease.aspx?relid=175181

14. World Bank Group. (2018). Developing and Operationalizing a National Financial InclusionStrategy. Washington DC: World Bank Group.